తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రక్షం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
4జనవరి 2025
సంపుటి : 02
సంచిక : 200
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper :
WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
4జనవరి 2025
సంపుటి : 02
సంచిక : 200
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## వీలైనంత త్వరగా ట్రిపుల్ ఆర్
# భూసేకరణ





- నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్‌లో త్వరగా పూర్తి
- అటవీ, ఆర్ అండ్ బి అధికారులతో సమన్వయం
- రెండు శాఖల్లో ఒక్కో అధికారి నియామకం
- ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బిటి రోడ్డు
- రీజినల్ రింగ్ రోడ్డుపై సమిక్షలో సీఎం రేవంత్

ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బిటి రోడ్డు

హైదరాబాద్,తరంగాలు

రీజినల్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ పక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్ కోసం జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ పక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.సచివాలయంలో ఆర్ఆర్ఆర్, జాతీయ, రాష్ట్ర రహదారులపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. భూ సేకరణపై అటవీ శాఖ పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని -మిగతా 3 లో



## ఢిల్లీపై ప్రధాని వరాల జల్లు

రూ.4,500 కోట్ల విలువైన వివిధ పథకాల ప్రారంభం

న్యూఢిల్లీ,

ఢిల్లీ రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ నేడు రూ.4,500 కోట్ల విలువైన వివిధ పథకాలను కానుకగా అందించనున్నారు. ప్రధాని మోదీ శుక్రవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకుస్థాపన చేసారు. 'అందరికీ హౌసింగ్' ప్రతిజ్ఞలో భాగంగా, ఢిల్లీలోని అశోక్ విహార్‌లోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో ఇన్-సిటు స్లమ్ రిహాబిలిటేషన్ ప్రాజెక్ట్ కింద మురికివాడల కోసం నిర్మించిన -మిగతా 3 లో



## రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ బొంద పెట్టింది

- రైతుబంధు రూపంలో రూపాయి కూడా రైతులకు ఇవ్వలేదు
- 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారు కేసీఆర్
- రైతులు యాచించాలని రేవంత్‌రెడ్డి కుట్ర : కేటీఆర్

హైదరాబాద్, తరంగాలు

కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని బొంద పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రైతులు యాచించాలని రేవంత్ రెడ్డి అంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో -మిగతా 3 లో



## నేను ఎలా జీవిస్తున్నానో ప్రజలకు తెలుసు

- కావాలంటే అద్దాల మేడలో ఉండేవాడ్ని : ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, తరంగాలు

మోదీ తన కోసం ఏమీ నిర్మించుకోలేదన్న విషయం ఈ దేశ ప్రజలకు తెలుసు అని, కానీ పేద ప్రజల కోసం మాత్రం నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించినట్లు ప్రధాని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నేను కూడా అద్దాల మేడ కట్టుకునేవాడిని అంటూ ఆమ్ ఆద్మీ పార్టీని ఆయన విమర్శించారు. ఇటీవల నిర్మించిన ఢిల్లీ సీఎం నివాసం కోసం భారీ మొత్తంలో ఖరీదైన వస్తువులను -మిగతా 3 లో


## అధికారమత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారు

- పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్ల మొసలి కన్నీళ్లు
- బిసి బిడ్డ ఈటెల రాజేందర్‌ను మెడపట్టి గెంటారు
- కవిత బిసి డిక్లరేషన్‌పై మంత్రి పొన్న ప్రభాకర్ ఎద్దేవా



హైదరాబాద్,తరంగాలు

అధికారమత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారని...పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్ల మొసలి కన్నీళ్లు పెట్టుకుంటున్నారని...బిసి బిడ్డ ఈటెల రాజేందర్‌ను మెడపట్టి గెంటిన విషయం మరచి పోయారన,కవిత బిసి డిక్లరేషన్‌పై మంత్రి పొన్న ప్రభాకర్ ఎద్దేవా చేశారు. బీసీ డిక్లరేషన్‌కు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీసీల కోసం మాట్లాడుతున్నందుకు సోదరి కవితకి -మిగతా 3 లో



## మెడికల్ సీట్లు ఖాళీగా ఉండడానికి వీల్లేదు

రాష్ట్రాలకు సుప్రీం కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ,

వైద్య కళాశాలల్లో మెడికల్ సీట్లు ఖాళీగా ఉండటానికి వీల్లేదని ,మెడికల్ సీట్లకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలతో సహా ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని -మిగతా 3 లో



## మరింత ఆలస్యంగా మంత్రివర్గ విస్తరణ

హైదరాబాద్,

రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణ ఆరడుగులు ముందుకు, మూడు అడుగులు వెనక్కి అన్న చందంగా మారింది. ప్రజా పాలన పేరుతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరం పూర్తయినా మంత్రి వర్గ విస్తరణ చేపట్టడం లేదు. కీలకమైన శాఖలు సీఎం రేవంత్ రెడ్డి వద్దే -మిగతా 3 లో

## ఇది ప్రజాప్రభుత్వం కాదు..కోతల ప్రభుత్వం



- రైతు భరోసాపై మరోమారు మోసం చేసే యత్నం
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,తరంగాలు

ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. ప్రజలను మోసం చేసే ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ చేతల ప్రభుత్వం కాదు మాటల ప్రభుత్వం, కోతల ప్రభుత్వమని మండిపడ్డారు. రైతు భరోసా లో కోతలు పెట్టే కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు ఎందరు ప్రభుత్వం దగ్గర డేటా ఉందని, దద్దమ్మ ప్రభుత్వం రైతుల నుండి -మిగతా 3 లో

# కుంభమేళాకు ప్రత్యేక వెబ్‌పేజీ



న్యూఢిల్లీ, తరంగాలు

జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాకు ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. కుంభమేళా నేపథ్యంలో ప్రత్యేక వెబ్‌పేజీని రూపొందించినట్లు తెలిపింది.

# నటుడు అల్లు అర్జున్‌కు ఊరట

## సంధ్యా థియేటర్ ఘటనలో రెగ్యులర్ బెయిల్ మంజూరు



హైదరాబాద్,తరంగాలు

సినీనటుడు అల్లు అర్జున్ కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్ పిటిషన్‌పై ఇటీవల వాదనలు ముగియగా.. నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. రూ.50వేలు, రెండు పూచీకత్తులను సమర్పించాల్సిందిగా న్యాయస్థానం ఆదేశించింది.
'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడంతో పోలీసులు ఆయన్ను జైలుకు తరలించారు. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో అల్లు అర్జున్ విడుదలయ్యారు.మరోవైపు నాంపల్లి కోర్టు విధించిన రిమాండ్ ముగియడంతో ఆయన వర్చువల్‌గా విచారణకు హాజరయ్యారు. అదే రోజు అల్లు అర్జున్ తరఫు న్యాయవాదులు రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది.

# తెలంగాణలో పెరిగిన చలితీవ్రత

## –ఆదిలాబాద్‌లో 7.2 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత



హైదరాబాద్,తరంగాలు

తెలంగాణలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతోందని వాతావరణ శాఖ వెల్లడించింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదు అవుతున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో ఈశాన్య గాలులు చురుకుగా వీస్తుండటంతో చలి తీవ్రత మరింత పెరిగిందని పేర్కొంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రత 12.8 డిగ్రీల నుంచి 7.2 డిగ్రీలకు పడిపోయిందని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలకు రెండు రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఘాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అత్యంత కనిష్ఠంగా హెచ్‌సీయూలో 8.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బీహెచ్‌ఈఎల్ వద్ద 8.8, రాజేంద్రనగర్‌లో 9.4, మౌలాలీలో 9.6, శివరాంపల్లిలో 10.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. దీంతో ప్రజలు చలికి వణికిపోయారు. శుక్రవారం రాత్రి కూడా ఇలాగే ఉంటుందని, ఉష్ణోగ్రతలు అతి తక్కువకు పడిపోతాయని వాతావరణ శాఖ తెలిపింది.

# చైనాలో మరో వైరస్ వ్యాప్తి

## –ఆస్పత్రులకు క్యూ కట్టిన జనం

న్యూఢిల్లీ,తరంగాలు

చైనాలో మరో వైరస్ వ్యాప్తి చెందుతోందని, ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రుల ఎదుట క్యూ కట్టారంటూ వస్తోన్న వార్తలు మరోసారి ప్రపంచాన్ని వణికిస్తున్నాయి. 2001లోనే గుర్తించిన హ్యూమన్ మెటానిమోవైరస్... ప్రస్తుతం డ్రాగన్ దేశంలో వెలుగు చూస్తోన్న కేసులకు ఓ కారణం. చైనా ఉత్తర ప్రాంతంలో దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఆసియా దేశాలు కూడా దీనిపై దృష్టిసారించాయి. హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువని అంటున్నారు.






# హాస్టల్ వ్యవహారంపై ముమ్మర దర్యాప్తు

## –వేలిముద్రలు సేకరించిన పోలీసులు
## –ఆందోళనలతో విద్యార్థినుల తల్లిదండ్రులు



మేడ్చల్,తరంగాలు

మేడ్చల్ జిల్లా కండ్లకోయ సీఎంఆర్ కళాశాలలో వసతిగృహ స్నానాల గదిలో వీడియోలు చిత్రీకరించారంటూ విద్యార్థినులు చేసిన ఆరోపణలపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. కాగా హాస్టల్ బాత్‌రూమ్‌లో సీసీ కెమెరాల ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. విద్యార్తినుల తల్లిదండ్రులు ఇక్కడకు చేరుకోవడంతో ఆందోళన తీవ్రం అయ్యింది. తమ పిల్లల భవిష్యత్ ఏం కానుందో అన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. హాస్టల్ వార్డెన్ సహా ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. 12 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని పరిశీలిస్తున్నారు. అదుపులోకి తీసుకున్న వారి వేలిముద్రలను దర్యాప్తు బృందం సేకరించింది. మరోవైపు కళాశాలకు యాజమాన్యం మూడు రోజులపాటు సెలవులు ప్రకటించింది. వసతిగృహ స్నానాల గది వెంటిలేటర్ నుంచి తమను వీడియో తీశారంటూ మేడ్చల్ జిల్లా కండ్లకోయ సీఎంఆర్ కళాశాల ఐటీ క్యాంపస్ విద్యార్థినులు బుధవారం ఆందోళనకు దిగగా ఎన్ఎస్‌యూఐ, ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాలు, బీజేవైఎం నేతలు మద్దతు పలకడంతో పరిస్థితి మరింత వేడెక్కింది. రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసింది. యాజమాన్యానికి నోటీసు జారీ చేసింది. కమిషన్ కార్యదర్శి పద్మజా రమణ వసతిగృహానికి వచ్చి విద్యార్థుల నుంచి సమాచారం సేకరించారు. గర్ల్స్ హాస్టల్‌లో అమ్మాయిల ప్రైవేట్ వీడియోలు ఆగంతకులు తీశారని ఫిర్యాదు వచ్చాయి. ఇప్పటికే హాస్టల్ వార్డెన్‌తో సహా ఏడుగురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు పలు ఫింగర్ ప్రింట్‌లను కూడా పోలీసులు సేకరించారు. ఫింగర్ ప్రింట్స్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. ఆడపిల్లల వీడియోలు బయటకి పోతాయేమోనని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫోరెన్సిక్ నుంచి వచ్చే రిపోర్ట్‌పైనే ఈ కేసు ఆధారపడి ఉంది. తాము స్నానం చేస్తుండగా వీడియోలు తీశారని.. బాత్ రూమ్‌లల్లో కెమెరాలు పెట్టారంటూ విద్యార్థినిలు ఆందోళన బాట పట్టారు. గత రెండు రోజులుగా విద్యార్థినిలు నిరసనకు దిగారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి.. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరోవైపు విద్యార్థినిల ఆందోళనకు ఎన్ఎస్‌యూఐ నాయకులు మద్దతు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే తల్లిదండ్రులు కూడా సీఎంఆర్ కాలేజ్ ప్రాంగణానికి చేరుకున్నారు. తమకు న్యాయం చేయాలంటూ విద్యార్థినులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. మరోవైపు మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస రెడ్డి అక్కడకు చేరుకుని విద్యార్థినిలతో మాట్లాడారు. ఆందోళనను విరమించాలని కోరారు. అయితే తమకు న్యాయం జరిగే వరకు ఆందోళనను విరమించేది లేదని విద్యార్థినులు స్పష్టం చేశారు.

# లద్దాఖ్‌లోని సరిహద్దుల్లో చైనా స్థావరాలు

## –తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన భారత్

న్యూఢిల్లీ,తరంగాలు

లద్దాఖ్‌లోని సరిహద్దు ప్రాంతంలో చైనా రెండు స్థావరాలను ఏర్పాటు చేయడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ ప్రాంతంలో చైనా ఆక్రమణలను ఎన్నడూ అంగీకరించబోమని స్పష్టం చేసింది. ఇటువంటి చట్ట విరుద్ధ, బలవంతపు ఆక్రమణలు చేయడం వల్ల వాటికి చట్టబద్ధత కల్పించినట్లు కాదని పేర్కొంది. ఇదే అంశంపై దౌత్యమార్గాల ద్వారా చైనాకు తమ నిరసన వ్యక్తం చేసినట్లు భారత విదేశాంగశాఖ వెల్లడించింది. 'చైనాలోని హోటాన్ ప్రాంతంలో కొత్తగా రెండు కౌంటీల నిర్మాణానికి సంబంధించిన ప్రకటన చూశాం. ఈ కౌంటీల్లో కొంత భాగం లద్దాఖ్ పరిధిలోకి వస్తుంది. ఈ ప్రాంతంలో భారత భూభాగాన్ని చైనా ఆక్రమించడాన్ని ఎన్నడూ అంగీకరించం. ఈ కొత్త కౌంటీల ఏర్పాటు అనేది ఈ ప్రాంతంలో భారత్‌కు దీర్ఘకాలంగా, స్థిరంగా ఉన్న సార్వభౌమాధికారంపై ఎటువంటి ప్రభావం చూపదు. ఇలా చట్టవిరుద్ధమైన, బలవంతపు ఆక్రమణలతో చట్టబద్ధత లభించదని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడించారు. టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై చైనా భారీ డామ్‌ను నిర్మించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో భారత్ తొలిసారి స్పందించింది. దీనిపై పర్యవేక్షణ కొనసాగిస్తామని, తమ దేశ ప్రయోజనాలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది.

# వీలైనంత త్వరగా ట్రిపుల్ ఆర్ భూసేకరణ

(మొదటి తరువాయి)



తెలిపారు. అటవీ, ఆర్అండ్‌బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, రెండు శాఖలు ప్రత్యేక అధికారులను నియమించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. రాష్ట్రంలో ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకొని రోడ్డు వెడల్పు ఉండేలా డిజైన్ చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం విడతల వారీగా నిధులు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. నాగ్ పూర్-విజయవాడ కారిడార్‌కు సంబంధించి తెలంగాణ జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ ప్రక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అటవీశాఖ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అటవీశాఖ, ఆర్ అండ్ బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని,రెండు శాఖల్లో ఒక్కో అధికారిని ఇందుకు ప్రత్యేకంగా నియమించాలని సూచించారు. రెండు శాఖలు సమావేశమై సంబంధిత శాఖల పరిధిలోని భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రోడ్డు వెడల్పు ఉండే విధంగా డిజైన్ చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలతో సహా ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండాల్సిందేనని ఆదేశించారు. ఇందుకు సంబంధించి విడతల వారీగా నిధులు విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక ఏ గ్రామానికి రోడ్డు లేదనే మాట వినబడొద్దని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు.

# రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ బొంద పెట్టింది

(మొదటి తరువాయి)



మాట్లాడారు..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వం రైతును రాజు చేయాలని, వ్యవసాయాన్ని స్థిరీకరించాలని, ఎవరూ ఆలోచించని విధంగా విప్లవాత్మకమైన పథకానికి రూపకల్పన చేశారు. రైతుల మీద ప్రేమ ఉండే నాయకుడు కాబట్టి.. కేసీఆర్ రైతుకు పెట్టుబడి ఇవ్వాలని ఆలోచన చేశారు. దాన్ని అమలు చేశారు. ఒకసారి కాదు.. వరుసగా 11 సీజన్లకు దరఖాస్తు, దండం పెట్టే అక్కర్లేకుండా.. నేరుగా వారి ఖాతాల్లో నిధులు జమ చేశారు. రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారు కేసీఆర్. 12వ సీజన్ వేసేందుకు పైసలు జమ చేశాం. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీ ఈసీకి ఉత్తరం రాసి ఆపారు అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడాది దాటిపోయినా రైతుబంధు రూపంలో రూపాయి కూడా రైతులకు ఇవ్వలేదు. 12వ సీజన్ కింద రూ. 7500 కోట్లు మేమే వేసేటోళ్లం. మేం దాచిపెట్టిన రూ. 7500 కోట్లను వాళ్లు రైతుల ఖాతాల్లో వేశారు. కొత్తగా ఇవ్వకపోగా.. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ పేరిట బిల్డప్ ఇచ్చారు. రైతులను రాజులను చేస్తాం అని రాహుల్ గాంధీ చేత ఉపన్యాసాలు ఇప్పించారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామన్నారు. ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, బోనస్ రూ. 500, రైతు కూలీలకు రూ. 12 వేలు ఇస్తామన్నారు. ఇది రైతు డిక్లరేషన్ వాగ్దానాలు అని కేటీఆర్ గుర్తు చేశారు.

## అధికారమత్తు దిగడంతో
# ప్రజలు గుర్తుకొస్తున్నారు

(మొదటి తరువాయి)

అభినందనలు అని అన్నారు. నాయకత్వం మధ్య గ్యాప్ ఉందనే కవిత మీటింగ్ పెట్టారని వ్యాఖ్యలు చేశారు. కవిత గతంలో బతుకమ్మ, తర్వాత జాగృతి ఇప్పుడు బీసీ నినాదం అందుకున్నారన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ..కొందరికి అధికారం మత్తు దిగి మస్తు గుర్తుకొస్తాయంటూ సెటైర్ విసిరారు. బీఆర్ఎస్ తమ పార్టీ పదవుల్లో బీసీలకు అవకాశమివ్వాలన్నారు. పార్టీ ఓనర్లలో తాను ఒకడిని అని ఈటెల రాజేందర్ అన్నందుకు మెడలు పట్టి బయటకి పంపారని విమర్శించారు. కవిత చేసే పనికి కొంత సంతోషం, కొంత బాధ కలుగుతోందన్నారు. పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్లు ఈరోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు.బలహీన వర్గాలకు అవకాశం ఇవ్వకుండా తొక్కి పెట్టిన వాళ్లు ఈరోజు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మా పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయమైతే పార్టీలో చర్చిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో బీసీలకు అన్యాయం జరిగితే మాట్లాడే అవకాశం ఉందా? అని ప్రశ్నించారు. బీసీల శక్తి గుర్తించారు కాబట్టే కవిత బీసీ రాగం ఎత్తుకున్నారన్నారు. కవిత మీటింగ్‌కు జనాల కోసం బ్రతిమాలాడుతున్నారని సెటైరికల్ కామెంట్స్ చేశారు. న్నికల సమయంలో తప్పా బీఆర్ఎస్ బీసీల కోసం ఏమైనా చేసిందా అని నిలదీశారు. ప్రగతి భవన్‌కు జ్యోతి రావ్ పూలే పేరు పెట్టుకున్నామని.. సావిత్రి భాయి పూలే జయంతిని మహిళా టీచర్ల దినంగా ప్రకటించామని తెలిపారు. కులగణన రిపోర్ట్ పబ్లిక్ డొమైన్‌లో పెడుతామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎవరెంతో వారికి అంత అని రాహుల్ గాంధీ చెప్తున్నారన్నారు. రాజకీయ ప్రయోజనం కోసం బీసీలను ఉపయోగించుకుంటే ఊరుకోమని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

## ఇది ప్రజాప్రభుత్వం కాదు..
## కోతల ప్రభుత్వం

(మొదటి తరువాయి)



దరఖాస్తులు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ఫసల్ భీమా ఊసే లేదు.. రైతు భరోసా కింద ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని కిషన్ రెడ్డి విమర్శించారు. రైతుల మీద అక్రమ కేసులు పెట్టీ? రైతులకు సంకెళ్లు వేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, అప్పుడు బీఆర్ఎస్ రైతులకు సంకెళ్లు వేస్తే ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు వేస్తుంది సంకెళ్ళు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు అండగా ఉందని, నవంబర్ 30 న నాలుగో విడత రుణమాఫీ చేస్తున్నట్టు రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు కిషన్ రెడ్డి. ఆ డబ్బులు ఇంకా రైతుల అకౌంట్ లలో చేరలేదని, ఇంకా నాలుగు సంవత్సరాలు అయిన రుణమాఫీ కాదని ఆయన సెటైర్లు వేశారు. కనీస మద్దతు ధర కొన్ని పంటల మీద 80 శాతం మోడీ ప్రభుత్వం పెంచిందని, కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తున్నా.. ధాన్యం కొనుగోలు లో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందింది? ఇది నేరపూరిత చర్య అని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రైవేట్ రైస్ మిల్లర్ లతో ఒప్పందం కుదుర్చుకుని రైతులకు అన్యాయం చేస్తుందని, రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందన్నారు. ఈ ప్రభుత్వానికి అధికారుల మీద అజమాయిషీ లేదా అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## మరింత ఆలస్యంగా
## మంత్రివర్గ విస్తరణ

(మొదటి తరువాయి)



ఉండటంతో పాలన పడకేసింది. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో గురుకులాల పరిస్థితి దారుణంగా మారింది. సరైన పర్యవేక్షణ, పాలన వైఫల్యంతో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నారు. కాగా, గత కొన్ని నెలలుగా విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలు కొనసాగుతున్నాయి. అయితే విస్తరణ మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. డిసెంబరు ఆఖరులోగా జరిగే అవకాశం ఉందంటూ మంత్రులు సైతం ప్రకటనలు చేయడం.. అధిష్ఠానంతో చర్చలు.. విస్తరణ ఉంటుందని అంతా భావించినా, తాజా పరిణామాలను బట్టి అలాంటి పరిస్థితులు కనిపించడం లేదు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉండటం, ఈ నెల మూడో వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం విదేశీ పర్యటనకు వెళ్లటం, ఆ తర్వాత ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జనవరిలో మంత్రివర్గ విస్తరణకు అవకాశాలు తక్కువేనని కాంగ్రెస్ ముఖ్యనేతలు అభిప్రాయపడుతున్నారు. దీంతో పార్టీ కోసం పని చేసిన ఆశావహులు తీవ్ర నిరాశలో కూరుకుపోతున్నారు. ప్రతి పనికి ఢిల్లీ అధిష్టానంపై ఆధారపడటంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో పాలన పడకేయడంతో ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తుంటే సమాధానం చెప్పలేకపోతున్నామని కాంగ్రెస్ నాయకులు వాపోతున్నారు. 5

## ఢిల్లీపై ప్రధాని
# వరాల జల్లు

(మొదటి తరువాయి)

కొత్త ఎ÷-లాట్‌లను ప్రధాని మోదీ శుక్రవారం సందర్శించారు. ఢిల్లీలో ర్యాలీకి ముందు ప్రధాని మోడీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను పోస్ట్ చేశారు. ఢిల్లీ ప్రజలకు మెరుగైన అవకాశాలు, నాణ్యమైన జీవితాన్ని అందించాలనే మా అచంచలమైన నిబద్ధత ఈ రోజు ప్రారంభించబడుతున్న ప్రాజెక్టులలో ప్రతిబింబిస్తుందని రాసుకొచ్చారు. ఢిల్లీలోని అశోక్ విహార్‌లో మురికివాడల కోసం కొత్తగా నిర్మించిన 1,675 ప్లాట్‌లను ప్రధాని మోడీ ప్రారంభించి, అర్హులైన లబ్దిదారులకు స్వాభిమాన్ అపార్ట్‌మెంట్ల తాళాలను అందజేసారు. కొత్తగా నిర్మించిన ఎ÷-లాట్‌ల ప్రారంభోత్సవం ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా రెండవ విజయవంతమైన ఇన్-సిటు స్లమ్ పునరావాస ప్రాజెక్ట్‌ను పూర్తి చేసింది. ఈ ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యం ఢిల్లీలోని మురికివాడల నివాసులకు తగిన సౌకర్యాలతో మెరుగైన, ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించడం. ఇక ఎ÷-లాట్స్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.25 లక్షలు వెచ్చించగా.. అర్హులైన లబ్దిదారులు మొత్తం సొమ్ములో 7 శాతం లోపే చెల్లించనున్నారు. అలాగే ఢిల్లీ యూనివర్శిటీలో రూ.600 కోట్ల కంటే ఎక్కువ వ్యయంతో మూడు కొత్త ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఇది తూర్పు ఢిల్లీలోని సూరజ్మల్ విహార్ లోని తూర్పు క్యాంపస్‌లో ఒక అకడమిక్ బ్లాక్, ద్వారకలోని పశ్చిమ క్యాంపస్‌లో ఒక అకడమిక్ బ్లాక్‌ని కలిగి ఉంటుంది. అలాగే నజఫ్‌గఢ్‌లోని రోషన్‌పురాలోని వీర్ సావర్కర్ కళాశాల భవనం కూడా ఉంది. వీటిలో విద్య కోసం అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నారు.

## నేను ఎలా జీవిస్తున్నానో
## ప్రజలకు తెలుసు

(మొదటి తరువాయి)



వాడారు. దానిపై ఆరోపణలు వస్తున్నాయి. పబ్లిక్ వర్క్స్ శాఖ రిలీజ్ చేసిన ఇన్వెంటరీలో విస్తుపోయే లెక్కలు ఉన్నాయి. సీఎం బంగ్లా కోసం చాలా హైఎండ్ ఎలక్ట్రానిక్ వస్తువుల్ని వాడినట్లు ఉన్నది. దీంతో బీజేపీ, ఆమ్ ఆద్మీ మధ్య రాజకీయ వేడి చెలరేగింది. గత పదేళ్ల నుంచి ఢిల్లీని ఆపద చుట్టేసిందని, అన్నాహజారేను ముందు పెట్టి, కొందరు నిజాయితీలేని వాళ్లు ఢిల్లీని ఆపదలోకి నెట్టేశారని, ఆప్ పార్టీ.. ఢిల్లీపై ఆపదలా పడి, మొత్తం దోచేసుకుంటోందని ప్రధాని విమర్శించారు. రాజకీయ, ఆర్థిక స్థిరత్వానికి ఇండియా సింబల్‌గా మారిందన్నారు. 2025లో భారత పాత్ర మరింత బలపడిందన్నారు. ఈ ఏడాది ప్రపంచ పట్టికలో ఇండియాను మరింత ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. ఇండియాను అతిపెద్ద ఉత్పత్తి దేశంగా మార్చాలన్నారు. ఢిల్లీ అభివృద్ధికి ఇది చాలా ముఖ్యమైన రోజు అని ప్రధాని మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు. జుగ్గి-జోప్రి అర్బన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు చెందిన 1675 ఫ్లాట్లను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. అశోక్ విహార్ ఏరియాలోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో నిర్మించిన ఈబ్ల్యూఎస్ ఫ్లాట్లకు చెందిన లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేశారు.

## మెడికల్ సీట్లు ఖాళీగా
## ఉండడానికి వీల్లేదు

(మొదటి తరువాయి)



కేంద్రాన్ని ఆదేశించింది. దీనిపై ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. వైద్య విద్యకు సంబంధించి సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో దాదాపు వెయ్యికి పైగా సీట్లు ఖాళీగా ఉండటంపై ఏప్రిల్ 2023లో సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఓ వైపు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో వైద్యుల కొరత ఉండటం, మరోవైపు ఇలా సీట్లు మిగిలిపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో చర్యలు చేపట్టిన కేంద్ర ప్రభుత్వం.. ఈ అంశంపై అధ్యయనం చేసేందుకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు, ప్రైవేటు మెడికల్ కాలేజీల ప్రతినిధులతో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తాజాగా కొన్ని సిఫార్సులు చేయడంతో ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ అంశానికి సంబంధించిన పిటిషన్‌ను నేడు విచారించిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం.. మెడికల్ సీట్లు ఖాళీగా ఉండకూడదని స్పష్టం చేసింది. వివిధ భాగస్వామ్య పక్షాలతో సమావేశం ఏర్పాటు చేసి, ఆ తర్వాత ఓ కచ్చితమైన ప్రతిపాదనతో వస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశించిన న్యాయస్థానం.. మూడు నెలల్లో పూర్తి చేయాలని పేర్కొంటూ తదుపరి విచారణ ఏప్రిల్‌లో చేపడతామని తెలిపింది. 3

# క్రీడా మైదానంలో కాంపౌండ్ వాల్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి.

**-ఎమ్మెల్యే పాయంకు వినతిపత్రం అందించిన వాకర్స్ కమిటీ**



**పినపాక ఆర్ సి /తరంగాలు**
పట్టణంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానంలో కాంపౌండ్ వాల్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానం వాకర్స్ కమిటీ వారు శుక్రవారం పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ మాట్లాడుతూ క్రీడా మైదానంలో కాంపౌండ్ వాల్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని, జీవన శైలిని మెరుగుపరచడమే లక్ష్యంగా రూపొందించ బడుతోందన్నారు. ఉదయం, సాయంత్రం గ్రౌండ్లో నడకకు వచ్చే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆర్మీ, పోలీస్ సెలెక్షన్ కోసం నిరుద్యోగ యువత ప్రతీ నిత్యం గ్రౌండ్లో నిత్య సాధన చేస్తున్నారని వారు తెలిపారు. చుట్టూ కాంపౌండ్ వాల్ లేక అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా మారి గ్రౌండ్ అంతా బీరు, మందు బాటిల్లతో నిండి పోతుందన్నారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం చేస్తే మైదానానికి భద్రత, పర్యావరణాన్ని కాపాడడం, అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా నిరోధించేందుకు ఉపయోగ పడుతుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని వయసుల వారికి అందుబాటులో ఉండే జిమ్ పరికరాలు అన్ని వయస్సుల వారికి వ్యాయామం చేయడానికి, శరీర దృఢత్వానికి, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం, ప్రశాంతత, ఆరోగ్య పరిరక్షణ, ప్రజల మధ్య సామాజిక సంబంధాలను మెరుగు పరిచి సమాజ బంధాన్ని బలపరిస్తుందని తెలియజేశారు. అందుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి త్వరలోనే కాంపౌండ్ వాల్, ఓపెన్ జిమ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినందుకు వాకర్స్ కమిటి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరో షోరూం వి. భాస్కర్ రెడ్డి, సామా శ్రీనివాస రెడ్డి, రావులపల్లి రామమూర్తి, వడ్డాణం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, దొబ్బల శేషగిరిరావు, అశోక్ రెడ్డి, శంకర్ రెడ్డి, కురిమెల్ల శ్రీనివాస్, కనుకు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ

**-పాఠశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి**

**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 3 (తరంగాలు):**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశం తో పాటు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ చేపడుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి తెలిపారు మండల కేంద్రమైన జఫర్గడ్లో శుక్రవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన తో పాటు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. విద్యతోపాటు క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు పేర్కొన్నారు ప్రతి విద్యా సంవత్సరంలో గురుకుల పాఠశాలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడం జరుగుతున్నదన్నారు ఈ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి గాను గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశం పొందేందుకు ఎస్సీ ఎస్టీ బీసీ మరియు ఓసీకి చెందిన విద్యార్థుల నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. వీటితోపాటు పాఠశాలలో ఖాళీగా ఉన్న 6. 7. 8. 9 తరగతులకు సంబంధించిన సీట్ల భర్తీ కోసం కూడా ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ చేపట్టినట్లు తెలిపారుఇప్పటికే ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరణ జరుగుతున్నదన్నారు దరఖాస్తుల స్వీకరణకు ఆఖరి తేదీ ఫిబ్రవరి 1 వరకు ఉందన్నారు కాగా ఐదవ తరగతి ప్రవేశం పొందే విద్యార్థులు మాత్రం ఈ విద్యా సంవత్సరంలో నాలుగో తరగతి చదివి ఉండాలన్నారు వారికి మాత్రమే 5వ తరగతిలో ప్రవేశం ఉంటుందన్నారు. వీటితోపాటు వివిధ తరగతులకు సంబంధించిన ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23 న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందన్నారు దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులు వెంటనే ఆన్లైన్లో తమ హాల్ టికెట్ ను కూడా పొందాల్సి ఉంటుందన్నారు ఈ అవకాశాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా వారి తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి3(తరంగాలు)**
దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త. మహిళా విద్యకు తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమయి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా కార్యాలయంలో వారి చిత్రపటానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.
అనంతరం సూర్యాపేట బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా కోర్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బూత్ కమిటీ ఎన్నికల ప్రక్రియ, మండల కమిటీ ఎన్నికల ప్రక్రియ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, జిల్లా ఎన్నికల ఇంచార్జ్ నాగురామ్ నామోజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, చల్లా శ్రీలత రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్లు కర్నాటి కిషన్ కనగాల నారాయణ, అంబల్ల నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సలిగంటి వీరేంద్ర, మల్లెపాక సాయిబాబా, అక్కిరాజు యశ్వంత్, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, సీనియర్ నాయకులు రంగరాజు రుక్మారావు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ కో డీఈ వెంకటకృష్ణయ్య కు సన్మానం



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి3(తరంగాలు)**
టీజీ యూఈఈయూ సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యం లో శుక్రవారం హుజూర్ నగర్,కోదాడ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ వెంకట కృష్ణయ్య కు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీ యూఈఈయూ సీఐటీయూ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కోటగిరి వెంకటనారాయణ. యూనియన్ నాయకులు వేమూరి కిరణ్ డివిజన్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగించాలి



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి3(తరంగాలు)**
ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లో కలెక్టర్ ఛాంబర్ నందు రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ రోడ్డు ప్రభుత్వ భద్రత మాసరోత్సవం 2025 గోడపత్రికను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త సంవత్సరం జనవరి 1 -1-2025 నుండి 31-1- 2025 వరకు నెల రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రత మాసవోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ప్రధాన ఉద్దేశం ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి ప్రమాదాలను తగ్గించటం రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంచడం పాఠశాలలు కళాశాలలో దీనిపై పిల్లలకు పలు పోటీలు నిర్వహించాలని కలెక్టర్ రవాణా అధికారులకు తెలిపారు. అలాగే ముఖ్య కూడలిలో రోడ్డు ప్రమాద నివారణ పై ప్రదర్శనలు నిర్వహించడం ,సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాల వరకు ప్రచార యాత్రలు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా మారాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు, జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్ రెడ్డి, ఎంబీఏ జయప్రకాశ్ రెడ్డి, ఈ ఆదిత్య, డి బి ఐ ఆంజనేయులు, సహాయ వాహన అధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ను కలిసిన పెద్ది



**నర్సంపేట డిసెంబర్ 03 తరంగాలు:**
నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ను శుక్రవారం హైదరాబాదులోని తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్ ను కలిసిన వారిలో పెద్ది సుదర్శన్ రెడ్డి తో పాటు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి ఉన్నారు.


# మేళ్లచెర్వు తహసీల్దార్ కు ఆత్మీయ సన్మానం



**సూర్యాపేటజిల్లాబ్యూరో,జనవరి3,(తరంగాలు)**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం మేళ్లచెర్వు మండల కేంద్రంలో ఎంజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు బయ్యారపు రవీంద్ర మాదిగ అధ్యక్షతన ఎం జె ఎఫ్ సూర్యాపేట జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ తో కలిసి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేళ్లచెర్వు మండల తహసీల్దార్ జ్యోతిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. అనంతరం రవీంద్ర మాట్లాడుతూ తొలి మహిళా ఉపాధ్యాయిని సామాజిక ఉద్యమకారిణి సావిత్రి బాయి ఫూలే జయంతిని మహిళా ఉపాద్యాయుల దినోత్సవంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండలం యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ సింహ రెడ్డి,మహిళా సంఘం నాయకురాలు జానమ్మ పాల్గొన్నారు.

# ఉప్పుగల్ గ్రామానికి ఇచ్చిన హామీలు నెరవేర్చండి

**గ్రాపార్టీ అధ్యక్షులు నరేష్**



**జఫర్ఘడ్ ప్రతినిధి, జనవరి 03,(తరంగాలు):**
మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో ఎమ్మెల్యే ఎన్నికల ముందు కడియం శ్రీహరి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మాజీ ఉప సర్పంచ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని నరేష్ డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఉప్పుగల్ నుండి రఘునాథపల్లి దారిలో ఆకెరు వాగు పైన మినీ బ్రిడ్జి నిర్మాణం, బిటి రోడ్డు నిర్మాణం గ్రామ పోచమ్మ దేవాలయం నుండి తమ్మడపల్లి అడ్డ రోడ్ వరకు సీసీ రోడ్ నిర్మాణం,మర్రి దగ్గర ధంస కాలువ నుండి నష్కల్ వరకు బిటి రోడ్ పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. అదే విధంగా గ్రామంలో ప్రధాన కూడళ్ల వద్ద సెంట్రల్ లైట్స్ ఏర్పాటు చేయాలని కోరారు. గెలిచిన తరువాత గ్రామాన్ని మరిచిపోయారా అని గుర్తుచేశారు.

## మోడల్ స్కూల్ లో ఘనంగా సావిత్రి పూలే జయంతి.



**జఫర్గడ్ ప్రతినిధి జనవరి 03(తరంగాలు ):** మోడల్ స్కూల్లో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా జరిగింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళా టీచర్లను శాలువాతో సన్మానించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేటి తరానికి సావిత్రిబాయి జీవితం స్ఫూర్తిదాయకమని ఆమె సేవలను కొనియాడారు. ఆనాడే బాలిక విద్య కోసం, పాఠశాలలు ఏర్పాటు చేసిందని, అనేక అవమానాలు అనుభవించి విద్యా బోధన చేసిన తొలి మహిళ ఉపాధ్యాయుని అని పేర్కొన్నారు. సంఘసంస్కరణ కోసం పాటుపడిన ఆదర్శమూర్తి అని తెలిపారు. ఆమె ఆశయ సాధన కోసం విద్యార్థులు అందరూ కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ నారా శ్రీనివాస్,లి గఉపాధ్యాయులు సరిత, రాధిక, యు అనిత ప్రశాంతి ,డాక్టర్ ఎల్లస్వామి, డాక్టర్ బాలమురళీకృష్ణ, ఏకాంతం ,ఉమాశంకర్, వేణుగోపాల్ రెడ్డి, బాలకృష్ణ, ఖలీల్ పాషా, ఏ అనిత ,డాక్టర్ ఈ రాజు, బి రాజు, సాల్మన్ విజయ్ ప్రకాష్ ,నాగలక్ష్మి, మమత ,జరీనా, పీఈటీలు, బి రాజు ,శ్రీనాధులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు



**జఫర్గడ్ ప్రతినిధి జనవరి 03(తరంగాలు):** మహిళల చదువే ఈ ప్రపంచానికి వెలుగు దారులు పరుస్తుందని హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ అన్నారు. మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిమ్మత్ నగర్ లో భారత దేశం తొలి మహిళా ఉపాధ్యాయులు సావిత్రీ బాయి పూలే జన్మదిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి జయప్రకాశ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ భారత దేశంలో రెండు శతాబ్దాల క్రితం విద్య ఈ దేశం లోని మెజారిటీ శూద్ర సమాజానికి అందకుండా కుట్రలు చేసారని పూలే దంపతులు విద్యకు దూరంగా నెట్టివేయబడిన శూద్ర సమాజానికి విద్యా బుద్ధులు అందించే బృహత్తర బాధ్యత నెత్తికెత్తుకుని నాటి ఫ్యూడల్ వర్గాల నుండి అనేక బెదిరింపులు ఎదుర్కొన్నారన్నారు.ఈనాడు ఈ దేశ అట్టడుగు వర్గాలకు విద్య అందుబాటు లోకి రావడంలో పూలే దంపతుల కృషి అజరామరం అని ఆయన అన్నారు... సావిత్రీ బాయి పూలే జన్మదిన వేడుకలలో భాగంగా పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయినిలు పసునూరి కవిత,కడారి వసంత,మోదుగ వనజాత,పొరిక మంజుల లనుఆఫీసు సబార్డినేట్ మామునూరి ప్రశాంత,సర్వీస్ పర్సన్ రాయపురం లక్ష్మీ,మధ్యాహ్న భోజనం కార్మికులు మేడిద అరుణ,మేరుగు పద్మ లను జయప్రకాశ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం విద్యార్థులకు స్నాక్స్ అందించారు...

## జిల్లా స్థాయి ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్ కు కూనూర్ , జాఫర్గఢ్ విద్యార్థుల ఎంపిక



**జఫర్గడ్ ప్రతినిధిజనవరి 3, (తరంగాలు ):** ఈ ఎల్ టీ ఎ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టీ ఈ ఓ తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ పరీక్ష జడ్పిహెచ్ఎస్ జాఫర్గడ్ లో నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీ పద్మ మాట్లాడుతూ ఇంగ్లీష్ లాంగ్వేజ్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఒలింపియాడ్ విభాగము లో కునూరు పాఠశాలకు చెందిన పసునూరి శ్రావ్య, ఎలక్యూషన్ విభాగములో జాఫర్గఢ్ పాఠశాలకు చెందిన జి. లావణ్య ప్రథమ స్థానములో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయినారు.ఈ కార్యక్రమంలో మండల ఈ ఎల్ టీ ఎ ఆర్గనైజర్ శ్రీ దామెర ఉపేందర్, శ్రవణ్ కుమార్, వేణు గోపాల్, రమేష్ బాబు మరియు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే త్యాగంతోనే సమాజంలో మార్పు మొదలు

-సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగించాలి.

-జిల్లాలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి.

-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేటజిల్లా బ్యూరో, జనవరి3 (తరంగాలు)** సావిత్రిబాయి పూలే త్యాగాలతోనే సమాజంలో మార్పు మొదలు అయిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశమందిరం లో సావిత్రిబాయి పూలే జయంతి లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దేశంగా అవతరించక ముందే దేశంలో ఉన్న అణగారిన సమాజం కోసం, స్త్రీల హక్కుల కోసం విద్య కోసం మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు సామాజిక రాజకీయ సాంస్కృతిక పరివర్తన కోసం పోరాటం చేశారని వారి పోరాట ఫలిత మూలంగానే నేడు స్త్రీలు స్వేచ్ఛ సమానత్వ సోదరభావ హక్కులు పొందుతూ చదువుకోగలుగుతున్నారని తెలిపారు.అందులో భాగంగానే మహాత్మా జ్యోతిరావు పూలే భార్య అయిన సావిత్రిబాయి పూలే కృషి త్యాగం పోరాటం మూలంగానే నేడు మహిళలు విద్యను అభ్యసించే హక్కును పొందుతున్నారని తెలిపారు.నాడు సావిత్రిబాయి పూలే చేసిన కృషి, త్యాగం మూలంగానే నేడు ఆధునిక భారతదేశ చరిత్రలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా చరిత్రకి ఎక్కడమే కాకుండా నిజమైన చదువుల తల్లిగా పిలువబడుతూ మేధావులు చేత, విద్యావంతుల చేత,సామాన్యుల చేత మన్ననలు పొందుతున్నారని అన్నారు.మహారాష్ట్రలోని సతారా జిల్లాలో, ఖండాలా తాలూకాలోని నయాగావ్ గ్రామంలో జనవరి 3 న 1831 లో సావిత్రిబాయి జన్మించింది.ఆనాటి సామాజిక కట్టుబాట్ల దృష్ట్యా తన తొమ్మిదవ యేటనే జ్యోతిరావు పూలేతో సావిత్రిబాయికి వివాహం జరిగిందని పూలే దంపతులకి వివాహమైన తదనంతరం సాంప్రదాయక జీవితంలో భాగంగా పిల్లలు కనాలని ఆలోచన లేకుండా సమాజంలో వెనుకబాటుకి గురవుతున్న పీడితులే తమ బిడ్డలుగా భావించి సొంత బిడ్డల్ని కూడా లేకుండా అణగారిన సమాజం కోసం,మహిళల అభ్యున్నతి కోసం సామాజిక రాజకీయ పోరాటాలు చేశారని అన్నారు.మహిళల సామాజిక రాజకీయ హక్కుల కోసం, మహిళల విద్య కోసం పూలే దంపతులు మనో సంకల్ప బద్ధులై మొట్టమొదటిసారిగా 1848 లో పూణేలో ఒక ఇంట్లో బాలికల పాఠశాలను ప్రారంభించారు. నిరక్షరాస్యులైన సావిత్రిబాయిని మహాత్మా జ్యోతిరావు పూలేనే స్వయంగా విద్యావంతురాలని చేసి తాము స్థాపించిన పాఠశాలకి ప్రధాన మహిళా విద్యావంతురాలని చేశాడు. వారి స్థాపించిన మొదటి పాఠశాలలో 9 మంది విద్యార్థులు చేరగా వారికి సావిత్రిబాయి పూలే గారే ప్రధానోపాధ్యాయురాలు.వీరు స్థాపించిన మొదటి పాఠశాల ఆరు నెలలపాటు కొనసాగి మూతపడింది. కొన్ని నెలల తర్వాత మరొక భవనంలో మళ్లీ పాఠశాలని ప్రారంభించారు, అది నిర్వహిస్తున్నందుకుగాను నాటి సామాజిక పరిస్థితుల దృష్ట్యా తీవ్రమైన వ్యతిరేకతని పూలే దంపతులు ఎదుర్కొన్నారని తెలిపారు.సమాజం లో మార్పు ఉపాధ్యాయ వృత్తి తోనే సాధ్యం అవుతుందని మహాత్మా జ్యోతి బాపూలే తన భార్య ని టీచర్ గా మార్చారని తెలిపారు. ఆమెను స్ఫూర్తి గా తీసుకొని ఆమె అడుగుజాడల్లో మనమందరం నడుస్తూ సమాజం లో మార్పు తేవటానికి ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని తెలిపారు. ఉపాధ్యాయులు బడికి రాని పిల్లలని గుర్తించి తల్లిదండ్రుల ద్వారా వారిని బడికి పంపిల చూడాలని, అలాగే జిల్లాలో అక్షరాస్యత పెంచాలని సూచించారు.విద్యార్థులను సోషల్ మీడియా కి, మొబైల్ ఫోనులకి దూరంగా ఉండేలా అవగాహన కల్పించి వారికి అర్థం అయ్యేలా పాఠాలు భోధించి వారిని జీవితంలో ఉన్నత స్థాయి కి ఎదిగేలా చూడాలని తెలిపారు.జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గొప్పదని వారితోనే సమాజం మార్పు సాధ్యం అవుతుందని సావిత్రి బాయి పూలే అడుగుజాడల్లో నడుస్తూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు.ఈ కార్యక్రమం లో డి ఈ ఓ అశోక్,సంక్షేమ శాఖ అధికారులు లత, అనసూర్య, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీదర్ రెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సుపారీటిడెంట్లు పద్మారావు,శ్రీలత, సాయి గౌడ్, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు ,మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గ దర్శకురాలు సావిత్రిబాయి పూలే

-టీజేఏ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా




**సూర్యాపేట జిల్లా బ్యూరో, (తరంగాలు) జనవరి 03** తెలంగాణ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం పట్ల టీజేఏ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా హర్షం వ్యక్తం చేశారు.హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారత దేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గ దర్శకురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టీజేఏ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడారు.విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి భారత దేశ తొలి ఉపాధ్యాయురాలిగా కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల,మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తన సామాజిక బాధ్యతగా పోరాటం చేసిన ధీర వనిత సావిత్రిబాయి పూలే అని సైదా కొనియాడారు. ఆ మహనీయురాలి జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా కమిటీ సభ్యులు షేక్ నవాబ్ జాని, కొత్తపల్లి మధుసూధన్, బయ్యారపు రవీంద్ర, మహమ్మద్ యాసిన్ బాబా, కొమ్ము మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**మిర్యాలగూడ ఆర్సీ, జనవరి3 (తరంగాలు):** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి కోరారు. ఐద్వా, డివైఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకంగా పండగలు ఉన్నాయని వాటిని కాపాడాలని కోరారు ముఖ్యంగా మహిళలు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులు వేశారని చెప్పారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. మహిళా సమస్యల పరిష్కారం కోసం ఐద్వా పోరాటాలు చేస్తుందని దీనికి మహిళలందరూ మద్దతు తెలిపాలని కోరారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మహిళలు అక్యంగా ఉండి హక్కుల సాధన కోసం పోరాడాలని కోరారు. అనంతరం ఉత్తమ ముగ్గులకు బహుమతులు అందజేశారు పోటీలో పాల్గొన్న వారందరికీ కాన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి డా.మల్లు గౌతమ్ రెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశు రాములు, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి ఐద్వా నాయకురాలు గాదె పద్మ, అరుణ, కౌసల్య, పాదురీ గోవర్ధనా, ఊర్మిల,ఎస్ కె మున్నిసాబేగం, మణెమ్మ, నిర్మల, కోడి రెక్క మల్లయ్య, వాడపల్లి రమేష్, రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# సావిత్రిబాయి పూలే స్త్రీ విద్యాభివృద్ధికి ఎనలేని కృషి

**-ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి**

**-పూలే దంపతుల స్ఫూర్తితో ఉపాధ్యాయులు విద్యానందించాలి**

**-ఎంపీడీవో జే.క్రాంతి**




**కేసముద్రం,జనవరి 3, (తరంగాలు)** శుక్రవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథులుగా కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి మరియు మండల అభివృద్ధి అధికారిని క్రాంతి కుమార్ హాజరయ్యారు.మొదట సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల అంకృతం చేశారు.ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసినటువంటి వారిలో సావిత్రిబాయి పూలే మొదటి తరం ఉద్యమకారుని అని పేర్కొన్నారు.స్త్రీల అభివృద్ధికి విద్యయే కారణమని భావించిన పూలే దంపతులు పాఠశాలలు స్థాపించి,ఆనాడు ఉన్న కట్టుబాట్లను తెగించి కృషి చేయడం వల్లనే నేడు స్త్రీ విద్య ప్రాముఖ్యత పెరిగింది అన్నారు.మహిళా ఉపాధ్యాయులు కూడా ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా మండల అభివృద్ధి అధికారిని క్రాంతి కుమారి మాట్లాడుతూ గతంలో లేని విధంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం సంతోషకరమైన విషయమని తెలిపారు.ఇది మహిళల అభివృద్ధికి శుభ పరిణామం అని,నేటి ఉపాధ్యాయులు కూడా సావిత్రిబాయి పూలే వలే విద్యాభివృద్ధికి, ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి శాయశక్తుల కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం, కాంప్లెక్స్ పరిధిలోని 19 మంది మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గంట పుష్పలత,సీఏ కళావతి,వార్డ్ మెంబర్ కొంతం స్వరూప,కేసముద్రం పిఏసిఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి,రావుల మురళి,గ్రామ పెద్దలు గండి శ్రీనివాస్,పెదగాని రవి,కొంతం శ్రీనివాస్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు ఆర్ ఏకాంబరం, బి.సత్యనారాయణ, తండా సదానందం, ఎం.ఏకాంబరం, మార్గం శ్రీనివాస్, వి.నాగేందర్, కే.పార్వతి, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, హరికృష్ణ,ఆఫీస్ సభార్డినేట్ యు నవీన్, పాఠశాల విద్యార్థులు మరియు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న పూలే



**కేసముద్రం, జనవరి 3, (తరంగాలు)** మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో యాకాంతం గౌడ్ మాట్లాడుతూ విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక స్ఫూర్తితో ఉపాధ్యాయురాలిగా మారి అణగారిన జీవితాలకు అక్షరాలను పరిచయం చేసిన అక్షర జ్యోతి,బడుగుల బ్రతుకుల్లో చైతన్యం నింపిన తేజో మూర్తి,ఆడపిల్లల పట్ల వివక్షను నిరసించిన పోరాట స్ఫూర్తి సావిత్రిబాయి పూలే అన్నారు.దళిత,బహుజన,స్త్రీ జనోదరణకు,మహిళా విద్యకు తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమయి సావిత్రిబాయి పూలే జన్మ దినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించడం నిజంగా గర్వించదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్,గడ్డమీది నవీన్ కుమార్,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం





**-సావిత్రీ బాయి పూలే మహిళలకు సకల హక్కుల సాధన కోసం పోరాడిన వ్యక్తి: -ప్రధానోపాధ్యాయులు ధర్మా నాయక్**

**-స్త్రీల విద్యాభివృద్ధి కోసం పోరాటం చేసిన దిశాలి సావిత్రీ బాయి పూలే: కుర్ర కృష్ణ కాంత్ నాయక్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత**

**మిర్యాలగూడ ఆర్సీ, జనవరి 3 (తరంగాలు):** ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ నందు ప్రధానోపాధ్యాయులు డి ధర్మనాయక్ అధ్యక్షతన మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయినీలకు ఘనంగా శాలువ తో సన్మానించి మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధర్మా నాయక మాట్లాడుతూ భారతీయ సంఘసంస్కర్త,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే. ఆమే కుల వ్యవస్థకు,పితృసామ్యానికి వ్యతిరేకంగా మహిళలకు సకల హక్కుల సాధన కోసం పోరాడి విద్యా వ్యవస్థను ఏర్పాటు చేసి మహిళలందరూ చదువుకునేలా కృషిచేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్ మాట్లాడుతూ సమాజంలో ఎన్ని రకాల అవంతరాలు ఎదురైనా మడమ తిప్పని దిశాలి సావిత్రీ బాయి పూలే. ఆమే స్త్రీల విద్యా అభివృద్ధి కోసం కృషిచేసిన తొలితరం మహిళా ఉపాధ్యాయురాలు అని అన్నారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ఏ ఏ పీ సి చైర్మన్ భవానీ, ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్ బేగం, ధావుర్యా,సంతోష్, అనిత జ్యోతి, ధన లక్ష్మీ, అశ్విని, స్పందన, వెంకటరమణారెడ్డి, బెబి రాణి, వినోద, కాంతయ్య, కరుణాకర్, పద్మావతి, జానయ్య, లక్ష్మయ్య, జంగయ్య, స్వామి, మీనా, భవాని, సీమా, నస్రీన్, ధనమ్మ,పేరయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**జఫర్గడ్ ప్రతినిధిజనవరి 03(తరంగాలు ):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపల్ ఇ.వి ప్రమోద్ కుమార్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన విధంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల తెలుగు అధ్యాపకురాలు సాధు జీవనజ్యోతి మాట్లాడుతూ మహిళల పట్ల జరుగుతున్న వివక్షను తొలగించడానికి సావిత్రిబాయి పూలే చేసిన కృషిని కొనియాడారు. సావిత్రిబాయి పూలే 9వ ఏటనే జ్యోతిబాపూలే వివాహం చేసుకొని, వివాహము జరిగిన తర్వాత చదువుకుని, ఉపాధ్యాయురాలిగా ఎదిగి ఆ చుట్టుపక్కల ప్రాంతంలో అనేక సమస్యలను ఎదుర్కొన్న గాని వాటిని ఏమాత్రం లెక్క చేయకుండా పాఠశాలను స్థాపించి ఉచిత విద్యను అందరికీ అందజేయడం జరిగింది. అంతేగాక అంచలంచలుగా ఎదుగుతూ గొప్ప సంఘసంస్కర్తగా పేరు తెచ్చుకున్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తుల జీవన విధానాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఉన్న స్థానానికి రావాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రాజుఅధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లతో కార్మికుల హక్కులను హరించి వేస్తున్న ప్రభుత్వం

**-కార్మికుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం**

**-కార్మిక సంక్షేమ పథకాల అమల్లో జాప్య**

**-ఎఐసిటియు రాష్ట్ర కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్**



**కేసముద్రం, జనవరి 3, (తరంగాలు)** దేశంలో ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 44 కార్మికుల హక్కులను హరించి వేస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం (ఎఐసిటియు) రాష్ట్ర కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్ ఆరోపించారు.కేసముద్రం మండలం అమినాపురంలో శుక్రవారం ఎఐసిటియు జిల్లా ప్రధమ మహాసభలు ఎఐసిటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎఐసిటియు రాష్ట్ర కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్ మాట్లాడుతూ పెట్టుబడిదారి వర్గాలకు కొమ్ముకాస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు.సంఘటిత,అసంఘటిత రంగ కార్మికుల కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడంలేదని తెలిపారు.గ్రామపంచాయతీలో పనిచేసే పారిశుద్ధ్య,నిర్వహణ కార్మికులకు గత 7, 8 నెలల నుంచి వేతనాలు ఇవ్వడం లేదని తెలిపారు.గ్రానైట్,కంకర తదితర క్వారీల్లో కార్మికులకు కనీస వేతనం రూ.31 వేలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.10వేలు ఇస్తూ కార్మికుల శ్రమ దోపిడీని యాజమాన్యాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ బంకుల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ పథకాలు గత కొద్ది నెలలుగా నిలిచిపోయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు.ప్రజలకు పెనలేని సేవలందిస్తున్న ఆశ వర్కర్లు,అంగన్ వాడీలను క్రమబద్ధీకరించి పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ సంఘం ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలను చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎఐకెఎఫ్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్ రావు,జాతీయ కార్యవర్గ సభ్యులు సింగాతి సాంబయ్య,ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి పానుగంటి నర్సయ్య,ఎఐసిటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాటోత్ బిచ్యానాయక్,యుఎస్ఎఫ్ఐ జాతీయ కార్యదర్శి తిరుపతి,జిల్లా నాయకుడు వీరబాబు, ఎం. సందీప్,శివనాగుల శ్రీను,బానోతు లాలు,గుగులోత్ కిషన్,ఇరుపు ప్రియాంక,ఎ.స్వామి తదితరులు

# నిషేధిత చైనా మాంజా ను అమ్మిన, వినియోగించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు

**-ఎస్సై మురలీధర్ రాజ్**



కేసముద్రం మండల పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మురలీధర్ రాజ్ హెచ్చరించారు. మండల పరిధిలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు.చైనా మాంజా తో తలెత్తే అనర్థాల పై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు.ఈ యొక్క చైనా మాంజా ను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు గాని డయల్ 100 గాని ఫోన్ చేసి తెలపాలని సూచించారు.

## పోగొట్టుకున్న 13 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించిన ముదిగొండ ఇన్స్పెక్టర్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : ముదిగొండ :**
పోగొట్టుకున్న 13 మొబైల్ ఫోన్లను (సి ఈ ఐ ఆర్) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు ముదిగొండ ఇన్స్పెక్టర్ మురళీ తెలిపారు.బాధితులు పోగొట్టుకున్న/చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన సైబర్ సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో ముదిగొండ పోలీస్ స్టేషన్ లోయజమానులకు ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా అప్పగించారు.ఈ సందర్భంగా ముదిగొండ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు రెండు లక్షల విలువ గల 13 ఫోన్లను బ్లాక్ చేసి,వాటిని ట్రేస్ చేసి,నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు.ఒక్కొక్క మొబైల్ ఫోన్ లక్ష యాబై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు.ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని,ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న.. నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు.మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న /చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు.పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు.సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఎస్సై నరేష్, కానిస్టేబుల్ శ్రీను,కోటేశ్వరరావు ను సిఐ అభినందించారు.

## నేడు ఖమ్మం కు డాక్టర్:కే.ఏ.పాల్ రాక

**-సర్పంచ్ లు మేధావులతో ఆత్మీయ సమావేశం**
**-మధ్యాహ్నం 12 గంటలకు మీడియాతో ముఖాముఖి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కేఏ పాల్ నేడు 4వ తేదీ శనివారం ఖమ్మంకు రానున్నారు.ప్రజాశాంతి పార్టీని మరింత ప్రతిష్ట పరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ లు,పలు సామాజిక వర్గాలకు చెందిన మేధావులతో జిల్లాల వారిగా ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తూ వస్తున్నారు.రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపియన్ చెపడుతూ ఇప్పటికే పలు జిల్లాలలో సమావేశాలను నిర్వహించారు.ఈనెల 4న మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మం బైపాస్ రోడ్డు లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో మీడియాతో సంభాషించనున్నారు.అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు సర్పంచులు మేధావులతో జరిగే ఆత్మీయ సమావేశంలో పాల్గొని ప్రసంగించనున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు వివిధ వర్గాలకు చెందిన మేధావులు పాల్గొని ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ కె.ఏ.పాల్ విజ్ఞప్తి చేశారు.డాక్టర్ కే ఏ పాల్ రాక సందర్భంగా నిర్వాహకులు ఏర్పాట్లను పూర్తి చేశారు.ఈ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..



**తరంగాలు/సంగెం**
మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సంగెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు వేల్పుల కుమారస్వాస్వామి తండ్రి వేల్పుల చేరాలు యాదవ్ ( మల్లికార్జున గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం చైర్మన్ గా కొనసాగిన,ఉత్తమ గొర్రెల పెంపకదారుడు అవార్డు గ్రహీత) ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి .ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన చేరాలు విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అదేవిధంగా మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన అల్లం భాస్కర్ రెడ్డి కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాడపడుతుండగా శుక్రవారం రోజున మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సారంగపాణి, మాజీ జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, బుక్క మల్లయ్య, గన్ను సంపత్, ధూపతి సమ్మయ్య, ధోనికల మల్లయ్య, మసూద్ అలీ, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే కు భారతరత్న ఇవ్వాలి

**-అణగారిన వర్గాల మహిళలకు చదువు నేర్పిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే.**
**-కెవిపిఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు**



**తొర్రూర్ జనవరి 3 తరంగాలు**
అణగారిన వర్గాల మహిళలను బయటకు తీసుకువచ్చి చదువులు నేర్పిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే కు ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రదానం చేయాలని కెవిపిఎస్ తోరూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల మహేష్, డోనక దర్గయ్య లు అన్నారు. శుక్రవారం రోజు తోరూర్ మండల కేంద్రంలో కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే నేటి విద్యార్థులకు ఆదర్శనీయమని, ఆడపిల్లలకు చదువు కోసం మొట్టమొదటిసారి పాఠశాలను స్థాపించి వారికి విద్యను అందించిన గొప్ప సంఘసంస్కర్త, అనేక అవమానాలను ఎదుర్కొని, నాటి మూఢచారాలకు వ్యతిరేకంగా మహిళలకు విద్యను అందించడమే ధ్యేయంగా పనిచేయడంలో అగ్రభాగాన నిలిచిన సావిత్రిబాయి పూలే, కృషి వల్లనే నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళుతున్నారని, చదువుల తల్లి అంటేనే సావిత్రిబాయి పూలే అని, నాడు సమాజంలో ఉన్న అనేక సాంప్రదాయాలను ఎదిరించి బాలికలకు విద్యను అందించడం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలేను నేటి యువత స్మరించుకోవాలని ఆమె ఆశలను సాధించాలని వారు పిలుపునిచ్చారు.

## పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి





**-అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ**
**-అమ్మ ఆదర్శ పాఠశాల పనుల బిల్లుల చెల్లింపు పూర్తి చేయాలి**
**-పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం కామన్ డైట్ అందించాలి**
**-అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు.శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, నరేగ, పిఎం శ్రీ,హాస్టల్ లో సదుపాయాలు,తదితర వాటిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పీఎం శ్రీ పథకం క్రింద ఎంపికైన పాఠశాలల్లో నిర్దేశించిన అభివృద్ధి పనులను పక్కాగా నిర్వహించాలని సూచించారు.ఈ పాఠశాలల్లో లైట్లను గ్రీన్ పాఠశాల కాన్సెప్ట్ ప్రకారం పూర్తి స్థాయిలో ఎల్.ఈ.డీ.గా మార్చాలని,దీనికి సంబంధించి అవసరమైన బల్బులు,లైట్ల వివరాలను తెలంగాణ రెడ్కోతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు కోసం గ్రౌండ్ లెవెలింగ్,ఫెన్సింగ్ పనులు చేపట్టాలని,అవసరమైన మొక్కలను ఉచితంగా పంపిణీ చేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు.పాఠశాలలో వాటర్ హార్వెస్టింగ్ చర్యల క్రింద ఇంకుడు గుంతల తవ్వకం కోసం ప్రతిపాదనలు తయారు చేసుకోవాలని,గ్రామ పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నరేగా ద్వారా ఈ పనులు చేపట్టాలని అన్నారు. పాఠశాలల్లోని విద్యార్థులకు వెలుగు మట్ల అర్బన్ పార్క్,సమీపంలో గల అటవీ ప్రాంతాల్లో పిక్నిక్ వంటివి ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణంపై అవగాహన కల్పించేలా చూడాలని అన్నారు.పి.ఎం శ్రీ క్రింద ప్రీ ప్రైమరీ గ్రాంటు క్రింద వచ్చే నిధులతో సమీపంలో గల అంగన్వాడి కేంద్రాల రెన్నోవేషన్ పనులు చేపట్టాలని తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు,వాటి స్థితిగతులు,బిల్లుల చెల్లింపుపై అదనపు కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రస్తుతం అందుబాటు లో ఉన్న నిధుల నుంచి పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులు చెల్లింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.జిల్లాలో రాబోయే 10వ తరగతి,ఇంటర్ పరీక్షలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధన కోసం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని అన్నారు.పిల్లలకు అవసరమైన స్టడీ మెటీరియల్,ప్రత్యేక తరగతుల సమయంలో స్నాక్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఇంటర్ పరీక్షలు ముగిసిన తర్వాత ఎంసెట్,జేఈఈ,నీట్ వంటి పోటి పరీక్షలకు శిక్షణ అందించేందుకు 150 మంది విద్యార్థులు,ప్రతి సబ్జెక్టుకు 4 జూనియర్ లెక్చరర్ల చొప్పున ఎంపిక చేసి వివరాలు అందించాలని సూచించారు.హాస్టల్స్ లో పిల్లలకు అవసరమైన సదుపాయాలు కల్పించుటకు చర్యలు చేపట్టాలని, డార్మెంటరీలో పిల్లల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన మంచాలు,దుప్పట్లు అందుబాటులో ఉండేలా చూడాలని,పిల్లలకు డైనింగ్ ఏర్పాట్లు,హాస్టల్స్ పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని అన్నారు.రెసిడెన్షియల్ పాఠశాలల్లోని స్టోర్ రూమ్,క్లీనింగ్ ఏరియా,వంట గది పరిసరాలు సంపూర్ణ పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. గురుకులాలు,మోడల్ స్కూల్స్,కేజీబీవీ లను పారిశుద్ధ్య పర్యవేక్షణకు ఫార్మాట్ తయారు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.పిల్లలకు అందించే ఆహార నాణ్యత అంశంలో రాజీ పడడానికి వీలు లేదని,ఒక సారి వినియోగించిన నూనె మరొకసారి వాడ వద్దని అన్నారు. ఉపాధ్యాయుల కొరత ఎక్కడ ఉన్నా వెంటనే తెలియజేయాలని,పిల్లలు విద్యలో ఎక్కడ వెనుక పడవద్దని అన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ ప్రకారం సరుకులు సరఫరా చేయని పక్షంలో కాంట్రాక్టర్ ను మార్చాలని అన్నారు.గురుకులాల నిర్వహణకు సంబంధించి ఎదురయ్యే చిన్న,చిన్న సమస్యలను ఎప్పటి కప్పుడు మండల స్థాయిలో పరిష్కరించుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా,జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు

**-రాష్ట్ర రెవెన్యూ,సమాచార,గృహ నిర్మాణ శాఖల మంత్రిపొంగులేటి**
**-డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను వెంటనే ఎంపిక చేయాలి**
**-డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించిన మంత్రి పొంగులేటి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
సంక్రాంతి లోపు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ,సమాచార,గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి,ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య,అదనపు కలెక్టర్ లు డా.పి.శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డిలతో కలిసి కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఖమ్మం అర్బన్ మండలంలోని మల్లెమడుగులో 84,కూసుమంచి మండలం దుబ్బ తండ (ఎర్రగడ్డ తండ)లో 29,నేలకొండపల్లి మండలం ఆచర్లగూడెం లో 18,మొత్తం 131 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని,వీటిని పేదలలో నిరుపేదలను ఎంపిక చేసి వారికి పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. పాలేరు అసెంబ్లీ పరిధిలో 209 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వివిధ దశలలో ఉన్నాయని అధికారులు తెలిపారు.ఈ ఇండ్లకు కూడా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి ఆ ఇండ్లు వారికి కేటాయించాలని ,మిగిలిన పనులు చేసేందుకు ప్రణాళికలు, అవసరమైన నిధుల నివేదిక తయారు చేయాలని అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకపోతే ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని సందేశం బలంగా వెళ్లాలని మంత్రి అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు,హౌజింగ్ పిడి శ్రీనివాసరావు,పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

## -పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు.సంక్రాంతి పండుగ రానున్న నేపథ్యంలో కోడి పందాలను నివారించే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఈరోజు పోలీస్ అధికారులతో కోడిపందేల నిర్వహించకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా కోడిపందేలను నియంత్రించేందుకు డివిజన్,మండల, గ్రామస్థాయిలో టీమ్లను ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బంధీగా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో కోడిపందేలు,జూదం జరుగుతున్నాయని సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా కోడిపందేలు, జూదం నిర్వహణకు తోటలు, భూములు, గెస్ట్ హౌస్ లు ఇచ్చి ప్రోత్సహించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. బెట్టింగ్, పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. గత సంవత్సరంలో కోడిపందేలు నిర్వహించిన వారిని, కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. కోడిపందేల నిర్వహణ నిషేధంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చైనీస్ మాంజా అమ్మకం లేదా నిల్వపై కఠిన చర్యలు చైనీస్ మాంజా వినియోగం, అమ్మకం లేదా నిల్వపై కఠిన చర్యలు తీసుకొవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. మానవ ప్రాణాలకు, పక్షులు, జంతువులకు హాని కలిగించే నిషేధిత చైనా మాంజపై ఎస్ హెచ్ వో లందరూ సీరియస్ గా దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సూచించారు.ఖమ్మం కమిషనరేట్ లో షాపుల్లో నాన్ బయో డీగ్రేడబుల్, సింథటిక్ ఉత్పత్తులతో తయారు చేసిన నిషేధిత చైనీస్ మాంజాను కలిగి ఉన్న అమ్ముతున్న దుకాణాలపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ప్రధానంగా మాంజా కొనుగోలు చేసే కస్టమర్లు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంపౌండ్ వాల్స్ లేదా రెయిలింగ్ ఉన్న భవనాల నుంచి గాలిపటాలు ఎగురవేయాలని అధికారులు ప్రజలను కోరారు.మానవ ప్రాణాలకు, పక్షులకు,జంతువులకు హాని కలిగించకుండా ఉండటానికి చైనీస్ మాంజాను కొనుగోలు చేయవద్దని సూచించారు. స్థానిక పోలీసులతో పాటు టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

# ఖమ్మంలో సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ






## -నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** సఖి జాతీయ మహిళా మండలి ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో అత్యద్భుతమైన మహా ప్రదర్శన తో పాటుగా ర్యాలీ జరిగింది.తెలంగాణ తల్లితో, డప్పులతో, కోలాటాలతో, బతకమ్మలతో ,నీటి బిందెలతో ఖమ్మం జడ్పీ సెంటర్ నుంచి మయూరి సెంటర్ వరకు,మయూరి సెంటర్ నుంచి జెడ్పీ సెంటర్ వరకు భారీ ర్యాలీగా వచ్చి అద్భుతమైన ప్రదర్శన చేసి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఖమ్మం పట్టణ ప్రజలను ఆకర్షించే విధంగా మహాద్భుతమైన ప్రదర్శన తో భారీ ర్యాలీ చేయడం జరిగింది.ఖమ్మం జడ్పీ సెంటర్ వద్ద కోలాటాలతో ,బతకమ్మలతో,డప్పులతో, నీటి బిందెలతో మహిళలు అద్భుతమైన కళా నృత్యాలు చేసి ఖమ్మం పట్టణ ప్రజలను ఆకర్షించే విధంగా సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో అద్భుతమైన ప్రదర్శన చేయడం చాలా గర్వముగా ఉన్నది.తెలంగాణ సంస్కృతి,ఆచార సాంప్రదాయాలకు ప్రతీక బతకమ్మలు,కోలాటాలు వాటిని అద్భుతంగా ప్రదర్శించి తెలంగాణ ప్రజలతో పాటు,యావత్తు భారతదేశముతో పాటు,ప్రపంచ దేశాలలో ఉన్న తెలుగు వారికి అంకితం చేస్తున్నామనీ నరాల సత్యనారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలోషేక్ చాందిభి ,రాయల సంధ్య,రణబోతుల ఉమా,దిరిషాల ఉమా,మహేశ్వర పు మాధవి,సున్నం దీప్తి,దుగ్గిరాల కోటీశ్వరి,రేణుక, కల్వకుంట్ల శాంతి,సిహెచ్ నాగమణి,షేక్ సోనీ,ఊటుకూరు సింధు, నాగమణి, సుజాత,స్వరూప,వరలక్ష్మి, కవిత,రమా దేవి,సంగీత, జ్యోతి,శ్రీలక్ష్మి,రమాదేవి,సత్యవతి,రత్తమ్మ, ఈశ్వరమ్మ మొత్తం 162మంది సఖి జాతీయ మహిళా మండలి సభ్యులు పాల్గొని ఘన విజయం అయ్యేటట్లు చేశారు. ఖమ్మంలో సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

# ఇంగ్లీష్ ఉపన్యాస పోటీల్లో ప్రతిభను చాటిన ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు






**చెన్నారావుపేట,03జనవరి,తరంగాలు:** ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్,వక్తృత్వ పోటీలలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటారు.ఈ పోటీలలో భాగంగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు హరిప్రియ,కీర్తన,గైడ్ టీచర్లు సంతోష్ కుమార్, మాధవిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. చెన్నారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా), ఎస్.సి.ఈ.ఆర్.టి, భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా చెన్నారావుపేట మండల స్థాయిలో నిర్వహించిన ఇంగ్లీష్ ఉపన్యాస పోటీల్లో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి కల్లెపు హరిప్రియ,ఉపన్యాస పోటీల్లో ప్రథమ బహుమతి, ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీల్లో 9వ తరగతి విద్యార్థి రెడ్డబోయిన కీర్తన ద్వితీయ బహుమతి సాధించినట్లు ఇంచార్జి హెచ్ ఎం ఉదయ్ కుమార్ తెలిపారు.వీరికి ఎంఈఓ బైరి సరళ,స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం పాపమ్మ ప్రశంసాపత్రాలను అందజేసినట్లు తెలిపారు.అదేవిదంగా విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు.ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠ్య, సహ పాఠ్య కార్యక్రమాలన్నింటిలో ప్రతిభను కనబరచడం హర్షనీయమని ఉదయ్ కుమార్ తెలిపారు.అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.సునీత,రాగి శశిధర్, పిన్నింటి బాలాజీ రావు,సిహెచ్ మాధవి,ఎల్.మొగిలి, జి.సుందర్,వర్దెల్లి సతీష్ కుమార్,రమాదేవి, జూనియర్ అసిస్టెంట్ ఎండి జాహెద్,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి కి రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల ఆధ్వర్యంలో ఘన స్వాగతం

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :** కొత్తగూడెం నియోజకవర్గంలో అధికార పర్యటనకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి పాల్వంచలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.శుక్రవారం పాల్వంచ మండలం పరిధిలోని ప్రభాత్ నగర్ (రెడ్డి గూడెం),పాండురంగాపురం గ్రామాలలో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన పొంగులేటి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు లను స్థానిక అంబేద్కర్ సెంటర్ లో కొత్వాల శాలువా,బొకేలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న,పట్టణ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్,కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం,కాపా శ్రీను,మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వై.వెంకటేశ్వర్లు,దొప్పలపూడి సురేష్ బాబు,కాపర్తి వెంకటాచారి,అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, చింతా నాగరాజు,గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి,సాదం రామకృష్ణ,కందుకూరి రాము,దారా చిరంజీవి, డిష్ నాగేశ్వరరావు,ఎస్ కె.చాంద్ పాషా,పులి సత్యనారాయణ,నల్లమల్ల సత్యం,ఉండేటి శాంతివర్ధన్,జాలే కరుణాకర్ రెడ్డి, సామా వెంకట్ రెడ్డి,భూక్యా గిరి ప్రసాద్,హెచ్.మధు,నాగిరెడ్డి,బోసెట్టి సాంబయ్య,సామా జనార్దన్ రెడ్డి, భద్రారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నెంటూర్ గ్రామంలో హరిహర లిఖిత మహాయజ్ఞం



**తరంగాలు వర్గల్** హరిహర లిఖిత మహా యజ్ఞం గ్రామ గ్రామాన నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం నాడు వర్గల్ మండల్ నెంటూర్ గ్రామంలోని హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో జరుగునని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు.భక్తులందరు ఈ లిఖిత మహాయజ్ఞంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# బాదిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**వర్ధన్నపేట,03జనవరి,తరంగాలు:** వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన కొండేటి సోమమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా,పిఎస్ఎస్ సెక్రటరి వెంకటయ్యలు వారి కుటుంబ సభ్యులు దూడయ్య,భాస్కర్,ప్రసాద్ లను పరామర్శించి ధైర్యం చెప్పారు.బాధిత కుటుంబానికి పిఎసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా రూ.5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పదవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ తుమ్మల రవీందర్, కొత్తూరు కరుణాకర్,చిర్ర సామేల్,కొండేటి కుమారస్వామి,గాయల సుమన్,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ



**హైదరాబాద్,03జనవరి,తరంగాలు:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర శుక్రవారం సాయంత్రం ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.కేసీఆర్ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు,భగవంతున్ని ప్రార్థించారు.

# గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న











**-గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్నఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి**

**-ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్వాయి పాపయ్య గౌడ్ విగ్రహం ఆవిష్కరణ**

**రాయపర్తి, 03జనవరి,తరంగాలు:** బహుజనుల ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చునని నిరూపించిన గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న అని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో గౌడ సంఘం వినతి మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహుజన వీరుడు,బహుజన చక్రవర్తి,బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రాజ్యాధికారాన్ని దక్కించుకున్న తొలి కల్లుగీత కార్మికుడు అని కొనియాడారు.ఊరు కొడితేనేమి ఫలం? పల్లె కొడితేనేమి ఫలం? కొడితే గోల్కొండనే కొట్టాలి అని 17వ శతాబ్దంలోనే దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న (1650-1709).ఒక సాధారణ కులంలో జన్మించి ఆనాటి సామాజిక వ్యవస్థలోనున్న ఆధిపత్య కులాల అధికారాన్ని,బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి,బిల్లా వెంకట్ రెడ్డి,లేతాకుల మధుకర్ రెడ్డి, లేతాకుల సుధాకర్ రెడ్డి,సంధి దేవేందర్ రెడ్డి,కోలా సంపత్,బైరు యాకన్న,మైలారం గౌడ సంఘం అధ్యక్షులు కోలా కొమురయ్య,ఉప సర్పంచ్ జలగం శ్రీను,కార్యదర్శి కోలా అనిల్,గౌడ సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుండి జారిపడిన గీతా కార్మికుడు

**పరామర్శించిన తెలంగాణ గౌడ సంఘం నేతలు**



**పర్వతగిరి, 03జనవరి,తరంగాలు:** తాటిచెట్టుపై నుండి జారిపడి గీతా కార్మికుడికి తీవ్ర గాయాలు అయ్యాయి.పర్వతగిగి మండలంలోని సోమారం గ్రామానికి చెందిన గడ్డం వెంకట నారాయణ గౌడ్ తాటిచెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో కాల్లు జారి కింద పడటం వల్ల చాతి భాగంలో నడుము భాగంలో విరిగి తీవ్ర గాయాలు కాగా అతనిని వెంటనే వరంగల్ గార్డియన్ హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం తరలించారు.విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ గౌడ సంఘం నాయకులు పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. పరామర్శించిన వారిలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు బాల్య వెంకటరాజు గౌడ్,సొసైటీ కార్యదర్శి గడ్డం పరశురాములు గౌడ్,జామల్లపురం గ్రామ గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బాల్య రవి గౌడ్,గడ్డం చంద్రమౌళి గౌడ్,దొనికన అంజయ్య గౌడ్, గడ్డం రఘుమోహన్ గౌడ్,తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ ప్రముఖులకు శుభాకాంక్షలు తెలిపిన పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రవిచంద్ర








**హైదరాబాద్,03జనవరి,తరంగాలు:** రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర నూతన సంవత్సరం సందర్భంగా బీఆర్ఎస్ ప్రముఖులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ముందుగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును నందినగర్ లోని వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత వారి వారి నివాసాలలో కలిసి పుష్పగుచ్ఛమిచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సావిత్రిబాయి పూలే జీవితం మహిళలందరికీ ఆదర్శం


**-ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఉదయ్ కుమార్**




**చెన్నారావుపేట,జనవరి 03, తరంగాలు :** సావిత్రిబాయి పూలే జీవితం మహిళలందరికీ ఆదర్శం అని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఉదయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఉదయ్ కుమార్ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మహిళా ఉపాధ్యాయ దినోత్సవం లో భాగంగా మహిళా ఉపాధ్యాయులు ఎస్ సునీత, కె.మాధవి, సిహెచ్ మాధవి,బి రమాదేవి లను ఉపాధ్యాయులు రాగి శశిధర్, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఎల్ మొగిలి, జి. సుందర్,వి. సతీష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ జాహెద్ మరియు విద్యార్థులు సన్మానించారు.సావిత్రిబాయి పూలే జీవిత గాథ పై విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. శతాబ్దాల కిందట మహిళల హక్కుల కోసం పోరాడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని , మహిళా విద్య ప్రాధాన్యతను గుర్తించి పలు పాఠశాలలను ఏర్పాటు చేసిందని, వితంతువులకు పునర్వివాహం చేసిందని, మహిళల హక్కులపై ఎనలేని కృషిచేసిన సావిత్రిబాయి జీవితం ఆదర్శప్రాయమని ఉదయ్ కుమార్ అన్నారు.

## పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

**-ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి మహిళా ఉపాధ్యాయులకు సన్మానం**



**చెన్నారావుపేట,జనవరి 03, తరంగాలు:** కోట్లాది పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి,మహిళ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి ప్రైమరీ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయురాలు మారం సంధ్యను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు విద్యను ఎస్సీ, ఎస్టీ,బీసీ మహిళలు అందరికీ అందించడానికి 1848లో వీరికోసం తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే తో కలిసి పాఠశాలలను స్థాపించి జ్ఞానాన్ని అందించడంతోపాటు, సామాజిక రుగ్మతలను రూపుమాపి కోట్లాది పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే యొక్క జీవిత విషయాలు విద్యార్థులకు క్లుప్తంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మంచాల రమేష్ ,రాయబారపు ఓం ప్రకాష్, దొమ్మటి కొమురయ్య,పిల్లలు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్రాభివృద్ధి లో పాత్రికేయుల సహకారం అవసరం

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**-నూతన సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం**





**వరంగల్,03 జనవరి, తరంగాలు :** జిల్లా సమగ్రాభివృద్ధి లో పాత్రికేయుల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించు కొనిశుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో, సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఉద్యోగులు, పాత్రికేయులు కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కలెక్టర్ పాత్రికేయులతో (ముఖా ముఖి) మాట్లాడుతూ ప్రభుత్వ మార్గ నిర్దేశకాల ప్రకారం జిల్లా ఇంచార్జి మంత్రి, జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధుల విజన్ మేరకు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి జిల్లా యంత్రాంగం పటిష్ట ప్రణాళికతో, కట్టుదిట్టమైన లక్ష్యాలతో ముందుకు సాగుతున్నదని వివరించారు. తాము చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు, పాత్రికేయులు సహకరించాలని కోరారు.పాత్రికేయులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ నిరంతరం ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్నారని జిల్లాలో ప్రజలు ఎలాంటి సమస్యలకు గురైన పాత్రికేయులు తన దృష్టికి తీసుకురావాలని తాను నిత్యం అందుబాటులో ఉంటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భం గా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎండి. ఆయుబ్ అలీ,అదనపు పీఆర్ ఓ ప్రేమలత, ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే







**వర్ధన్నపేట,03జనవరి,తరంగాలు:** స్త్రీ విద్యాభివృద్ధి కోసం మహనీయురాలు సావిత్రి బాయి పూలే చేసిన కృషి ఎనలేనిదని సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి కొనియాడారు. శుక్రవారం వర్దన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వజ్రోత్సవ కమిటీ ఆధ్వర్యంలో మనదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే 194వ జయంతి సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జనవరి 3వ తేదీని మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించి అధికారికంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తరుణంలో సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. అనంతరం సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలైన సామాజికంగా వెనుకబడిన,అస్పృశ్యతకు లోనైన పేద మహిళలకు విద్య నేర్పించడంలో ఎనలేని కృషి చేశారను,ప్రత్యేకంగా మహిళలకు పాఠశాలలను ప్రారంభించి స్త్రీ జనావధరణకు కృషి చేశారని



సావిత్రి బాయి పూలే సేవలను కొనియాడారు.సావిత్రి బాయి పూలే చేసిన సేవలను గుర్తిస్తూ ప్రభుత్వాలు వారి పుట్టినరోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం ఆనందదాయకం అని అన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఉన్నత, ప్రాథమిక, ప్రైవేటు పాఠశాలలైన మా బడి,కాకతీయ,అంగన్వాడీ కేంద్రాలలోని మహిళా ఉపాధ్యాయినీలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వజ్రోత్సవ కమిటీ సభ్యులు మోడెం కుమారస్వామి,రాయపురపు కుమారస్వామి,ఎద్దు సత్యనారాయణ,పోశాల వెంకన్న,నాంపల్లి యాకయ్య, పోశాల సురేష్, పెండోట మహంత్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే కి భారతరత్న అవార్డును ప్రకటించాలి






**-తెలంగాణ ఉద్యద్మకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె. వి.కృష్ణారావు**



**ఖమ్మం టౌన్,03జనవరి, తరంగాలు :** మాతా సావిత్రిబాయి పూలే కి భారతరత్న అవార్డును ప్రకటించాలని తెలంగాణ ఉద్యద్మకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె. వి.కృష్ణారావు అన్నారు.శుక్రవారం తెలంగాణ ఉద్యమకాల ఫోరం ఆధ్వర్యంలో మాతా సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో నిర్వహించారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె. వి.కృష్ణారావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా అధికారంగా ప్రభుత్వం ప్రకటించడం శుభ పరిమాణం అని అన్నారు. సావిత్రిబాయి పూలే విద్యకు ఇచ్చిన ప్రాధాన్యత అలాగే ఆమె చేసినటువంటి త్యాగాన్ని గుర్తించి ప్రభుత్వ ఈ చర్య తీసుకుందని అన్నారు . జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని , ఆమెకు భారతరత్న అవార్డు ఇవ్వాలని , ప్రతి పాఠశాలలో , కళాశాలలో , ఆమె ఫోటో ను పెట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని , ఆమె జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బహుజనులంతా ఏకతాటిపై కి వచ్చి సావిత్రిబాయి పూలే దంపతులను ఆదర్శంగా తీసుకుని రాజాధికారం అనే అంతిమ లక్ష్యాన్ని చేరుకోవడానికి తమ వంతుగా ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలని ,బహుజన రాజాధికారం వచ్చినప్పుడే, మేమెంతో మాకు అంత వాటా వచ్చినప్పుడే సావిత్రిబాయి పూలే కి నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెళ్ళూరి విజయ్ కుమార్ , గద్దె వెంకట్రామయ్య , వేంపటి నాగేశ్వరావు నాయుడు , ధామల్ల సత్యనారాయణ , బాసాటి హనుమంతరావు , దాస్ మహారాజ్ , రెడ్డెబోయిన వరలక్ష్మి , కామని అనంతలక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , ప్రణయ్ , సాయి , తదితరులు పాల్గొన్నారు .

## చిన్నారి మనుశ్రీని ఆశీర్వదించిన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారగారి ప్రీతమ్





**హైదరాబాద్,03జనవరి, తరంగాలు:** చిన్నారి మనుశ్రీని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఎస్సీ విభాగం అధ్యక్షులు నగారగారి ప్రీతమ్ ఆశీర్వదించారు.హైదరాబాద్ బోడుప్పల్ లోని బంకెట్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మనవరాలు చిన్నారి మనుశ్రీ మొదటి పుట్టినరోజు వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరగారి ప్రీతమ్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారి మనుశ్రీ ని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్దన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్,3 జనవరి, తరంగాలు :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన గోడపత్రులు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా శుక్రవారం తన చాంబర్ లో ఆవిష్కరించారు.రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు వీలుగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా చర్యలు పాటించేలా ప్రజల్లో అవగాహన పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో కరపత్రాలు, ఫ్లెక్సీల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మీ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్ కమిటీ సమావేశంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ



**వరంగల్, 03జనవరి, తరంగాలు :** వరంగల్ జిల్లా సంస్థాగత ఎన్నికల సందర్భంగా వరంగల్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయం నందు కోర్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,జోనల్ ఇంచార్జి బంగారు శృతి, వరంగల్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి వేముల నరేందర్ రావు తో కలిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంట రవి, రాష్ట్ర అధ్యక్షుడు - మాజీ శాసనసభ్యులు శ్రీధర్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, ఆరూరి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, నర్సంపేట కాంటేస్తెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కంబంపాటి పుల్లారావు, మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు తిరుపరహి రెడ్డి, భాకం హరి, రగునాథ్ రెడ్డి, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత లేకుండా మానవ జాతి అభ్యున్నతి సాధించలేదు

-అన్ని రంగాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలి
-క్రాంతిజ్యోతి ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ రజిని రుద్రమ
-ఘనంగా తొలి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి జయంతి







**వరంగల్,03జనవరి,తరంగాలు:** సృష్టికి కారణం అయిన స్త్రీని ప్రతి ఒక్కరూ గౌరవించాలని,మహిళా సాధికారత లేకుండా మానవ జాతి అభ్యున్నతి సాధించలేదని క్రాంతిజ్యోతి ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ రజిని రుద్రమ స్పష్టం చేశారు.శుక్రవారం తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 194వ జయంతి సందర్భంగా హన్మకొండ కేయూ ఆవరణలోని సావిత్రి బాయి పూలే,జ్యోతి రావు పూలే విగ్రహాలకు క్రాంతిజ్యోతి ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ రజిని రుద్రమ పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ పురుషుల కంటే మహిళలు తక్కువ అనే దృష్టిలో చూడడం సమాజంలో మామూలు విషయంగా మారిందని,అసలైన మహిళా సాధికారత,అభ్యున్నతి సాధించాలంటే లింగ వివక్ష చూపకుండా పురుషులు తమ ఆలోచనా విధానాన్ని మార్చుకొని మహిళలను వారికి ఇష్టం వున్న రంగాల్లో రాణించే విధంగా తోడ్పాటును అందిస్తేనే సాధ్యం అవుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి రోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జీవో జారీ చేసి అధికారికంగా నిర్వహించాలని ప్రకటించడం హర్షణీయం అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సావిత్రి బాయి పూలే ఆశయ సాధనలో భాగంగా నిరుపేద మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు క్రాంతిజ్యోతి మహిళా సాధికారత స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి మహిళలను తమ స్వశక్తిపై ఎదిగేలా కృషి చేయడం జరుగుతుందన్నారు.

## కర్నె ప్రభాకర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

-నారోజు కుమారస్వామి చారి

**మహేశ్వరం నియోజకవర్గం తరంగాలు :** మునుగోడు ముద్దు బిడ్డ, బీసీల ఆశాజ్యోతి, మాజీ ఎంఎల్సీ కర్నె ప్రభాకర్ ను శుక్రవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మునుగోడు నియోజకవర్గం, మర్రిగూడెం మండలం, ఎర్రగండ్లపల్లి గ్రామానికి చెందిన నారోజు కుమారస్వామి చారి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నారోజు కుమారస్వామి చారి తోపాటు పోలేపల్లి నరేష్ పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే



**కూకట్ పల్లి తరంగాలు :** సావిత్రిబాయి పూలే జీవితాన్ని నేటి సమాజం ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి పథంలో పయనించాలని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు, సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం నాడు తన కార్యాలయంలో వేడుకలు నిర్వహించి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోని మొదటి మహిళ ఉపాధ్యాయుల్లో సావిత్రిబాయి పూలే ఒకరని, ఆమె గొప్ప సంఘ సంస్కర్త కవి అని అన్నారు ఆమె భారత దేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలిగా పరిగణించబడుతుందని గుర్తు చేశారు, అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కులమాతాబేధాలు లేకుండా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని ఆధునిక విద్య ద్వారా స్త్రీ విముక్తికి సాధ్యపడుతున్నదని సావిత్రిబాయి పూలే తన జీవితాంతం ప్రజల కోసమే బ్రతికారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు, మేకల మైకల్, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, రేష్మ, బాబురావు, నసీరుద్దీన్, కిరణ్ నాయుడు, గిరి నాయుడు, రాజేందర్, శ్రీధర్ చారి, పిడికిటి గోపాల్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## మామిడిలో ఎగుమతి కొరకు అవలంబించవలసిన యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం





**వరంగల్,03జనవరి, తరంగాలు :** జిల్లాలోని వర్ధన్నపేట మండలం దమ్మన్న పేట రైతు వేదికలో శుక్రవారం హార్టి కల్చర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మామిడి రైతుల అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని మామిడి ఎగుమతులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను అదేశించారు.మామిడి ఎగుమతులకు కావలసిన అవగాహన అంశాలను పవర్ ప్రెజెంటేషన్ ద్వారా డా. జ్యోతి సైంటిస్, మామిడి రైతులకు మరియు వ్యాపారస్తులకు వివరించారు.దమ్మన్నపేట, వర్ధన్నపేట మండలం రైతు వేదికలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి మిషన్ లో భాగంగా మామిడిలో నాణ్యత ప్రమాణాలు పెంచడానికి మరియు పూత, పిందె సమయంలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల పైన రైతు సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ముందస్తు చర్యలు నిమిత్తం ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని, కూరగాయలు పండుచుటకు చిన్న సన్నకారు రైతులకు డ్రిప్ ఇరిగేషన్ కు దరఖాస్తు చేసినట్లు అయితే యూనిట్ సరఫరా చేయుటకు చిన్న సన్నకారు రైతుకు 90శాతం ,పెద్ద రైతులకు 80శాతం ఎస్సీ ఎస్టీ లకు 100శాతం జీఎస్టీ లేకుండా సబ్సిడీ వర్తిస్తుందని ఉత్సాహవంతులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.మిరప,పత్తి, మామిడి పంటలలో రైతులకు మార్కెటింగ్ సమయంలో జరిగే



అటువంటి అసౌకర్యాల గురించి మరియు ఎగుమతి చేసుకోవడానికి పాటించవలసిన నాణ్యత ప్రమాణాలు ఏ విధంగా పెంపొందించాలో ఇలాంటి అవగాహన సదస్సులు వివిధ పంటల్లో ఉద్యాన శాఖ వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖల, సమన్వయంతో రైతులకు అవగాహన కల్పించాలని, వరంగల్ ప్రాంతా రైతులకు మార్కెట్లో మంచి ధర వచ్చే విధంగా మెలుకులు నేర్పించాలని మామిడి మార్కెటింగ్ సంబంధించినటువంటి అంశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని రైతులకు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రాయపర్తి,పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల్లో గల మామిడి సాగు చేసే సుమారు రెండు వందల మంది రైతులతో మామిడి పంటపైన ఎన్ఐపిహెచ్ఎం శాస్త్రవేత్త డాక్టర్ జ్యోతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చీడపీడల గురించి అదేవిధంగా రైతులకు వచ్చినటువంటి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.ఆపేడా హైదరాబాద్ నుండి వచ్చిన శాస్త్రవేత్త డి స్వామి వరంగల్ ప్రాంతం నుంచి నుండి మామిడి విదేశాలకు ఎగుమతి చేయడానికి ఆచరించవలసినటువంటి పద్ధతులను, దానికి సంబంధించి నటువంటి పథకాల గురించి రైతులకు వివరించడం జరిగింది.చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రసిడెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మామిడి కోత సమయంలో కూడా ఇలాంటి మీటింగ్ పెట్టి రైతులు పడుతున్నటువంటి ఇబ్బందులపై చర్చించి మా వంతుగా ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో తెలియపరచడం మంచి ఆలోచన అని అన్నారు.ఉద్యాన శాఖ అధికారి వరంగల్ రాకేష్ మాట్లాడుతూ ప్రస్తుతం పూత పింద దశలో అవలంబించవలసిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి విజయకుమార్,ఉద్యాన అధికారులు తిరుపతి తరుణ్, మామిడి సాంబయ్య, అమర్, హార్టికల్చర్ అధికారులు డాక్టర్ రాకేష్ తిరుపతి తరుణ్ నాయక్, అగ్రికల్చర్ ఏ. ఇ విజయ్ కుమార్ ,డిపి స్వామి సీనియర్ బిజినెస్ ఆర్గనైజర్, ఏఎంసీ సెక్రెటరీ నిర్మల, ఫ్రూట్ సెక్షన్ సెక్రటరీ వెల్డి సాంబయ్య,రైతుకు వ్యాపార వేత్తలు,మరి గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## వరంగల్ డీసీసీ బ్యాంకు పాలకవర్గ సభ్యులతో టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని సమావేశం





**హనుమకొండ,03జనవరి,తరంగాలు:** వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన డీసీసీబీ పాలకవర్గ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ఆర్థిక లావాదేవీలు, టర్నోవర్స్,బ్యాంక్ పురోగతి,ఐటి రంగం,నెట్ వర్క్,డిపాజిట్స్ ఎడ్యుకేషనల్ అవర్నెస్, ఆర్బీఐ,నాబార్డ్ సర్క్యులర్ల అమలు,రైతు రుణ మాఫీపై వారు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వరంగల్ డీసీసీబీ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి,ఇటీవల గ్రేటర్



హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని చైర్మన్, డైరెక్టర్లు సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం పాలకవర్గ సభ్యులతో కలిసి చైర్మన్ డీసీసీబీ నూతన సంవత్సర డైరీ,క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్,వైస్ చైర్మన్ వేంకటేశ్వర రెడ్డి,డైరెక్టర్లు రమేష్,రంజిత్,హరి ప్రసాద్, రమేష్,ఉపేందర్ రెడ్డి,రాజశ్వర్ రెడ్డి, మురళీధర్ రావు,గోపాల్ రావు,యాదగిరి రెడ్డి, నర్సింగ రావు,శ్రీనివాస్ రెడ్డి, రవిరాజు,టీజీ క్యాబ్ డిజిఎం శ్రీనివాస రావు, డీసీసీబీ డిజిఎం అశోక్, ఏజిఎం రాజు, మేనేజర్ నిహారిక పాల్గొన్నారు...

## ఘనంగా మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**శేరిలింగంపల్లి తరంగాలు :** సామాజిక సంస్కర్త,ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ మహానీయురాలి చిత్రపటానికి నియోజకవర్గ నాయకులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్,లోకేష్, భుజంగం,శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివానంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తరంగాలు
Tharangalu Daily News Paper



# నెట్టింట అందాలతో గత్తరలేపుతోందిగా..

బాలీవుడ్ ఇండస్ట్రీలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకుంటున్న హీరోయిన్లలో ఆమె ఒకరు. సోషల్ మీడియాలో ఈ అమ్మడు చేసే గ్లామర్ రచ్చ గురించి చెప్పక్కర్లేదు. నిత్యం మోడ్రన్, గ్లామర్ హాట్ ఫోటోలతో నెట్టింట అగ్గిరాజేస్తుంది. ఇటీవలే తెలుగులోనూ ఓ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. హీరోయిన్ దిశా పటానీ. గతేడాది యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ సరసన కల్కి 2898 ఏడీ చిత్రంలో నటించి హిట్టుకొట్టింది. అయితే కల్కి సినిమా దిశాకు మొదటి తెలుగు మూవీ కాదు2015లో మెగా హీరో వరుణ్ తేజ్ సరసన లోఫర్ మూవీతో తెలుగు తెరకు పరిచయమైంది. కానీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా పడింది. ఆ తర్వాత హిందీలో వరుస ఆఫర్స్ అందుకుంది.దివంగత హీరో సుశాంత్ సింగ్ రాజ్ పుత్ నటించిన ఎంఎస్ ధోని సినిమాతో ఈ బ్యూటీ క్రేజ్ మారిపోయింది. అందులో దిశా యాక్టింగ్ చూసి అడియన్స్ ఫిదా అయ్యారు. ఈ సినిమాతో ఆమెకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది.ఆ తర్వాత హిందీలో బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరించింది. అటు సినిమాలు.. ఇటు యాడ్స్ అంటూ ఫుల్ బిజీ అయిపోయింది. అలాగే సోషల్ మీడియాలో నిత్యం గ్లామర్ ఫోటోలతో కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తుంది.



# ధిమాకున్నోడు చేయాలే..

## ఆసక్తికరంగా సత్యరాజ్ త్రిబాణధారి బార్బరిక్ టీజర్

బాహుబలి ఫేం సత్యరాజ్ లీడ్ రోల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం త్రిబాణధారి బార్బరిక్ మైథలాజికల్ కాన్సెప్ట్‌తో వస్తోన్న ఈ చిత్రానికి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షేర్ చేసిన టైటిల్ గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. మరోవైపు సత్యరాజ్ పోషిస్తున్న డ్యాక్టర్ శ్యామ్ కథు పాత్ర లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముందుగా ప్రకటించిన ప్రకారం టీజర్ లాంచ్ చేశారు మేకర్స్.స్వీయ నాశనానికి మూడు ద్వారాలున్నాయంటూ మొదలైంది టీజర్. గిది నువ్వో నేనో చేసే పని కాదు.. ధిమాకున్నోడు చేయాలే. ఒకడు తాచుపాము తోకను తొక్కాడు. ఆ పాము తొక్కినవాడిని కాటేయబోతుంది. మరి తొక్కించిన వాడి సంగతేంటి..? అంటూ సాగుతున్న సంభాషణలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. సత్యరాజ్ బార్బరిక్ పాత్రలో జీవించేశాడని టీజర్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఈ మూవీలో వశిష్ఠ ఎన్ సింహా, సంచి రాయ్, సత్యం రాజేశ్, క్రాంతి కిరణ్, వీటీవీ గణేశ్, మొట్ట రాజేంద్ర, ఉదయ భాను ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని టాలీవుడ్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్‌పై విజయ్‌పాల్ రెడ్డి అడిధాలా నిర్మిస్తున్నారు. పోషిస్తున్నారు ఈ సినిమా భీముడు మనవడు, ఘటోత్కచుడు కుమారుడు బార్బరిక్ కథ ఆధారంగా వస్తోంది. ఎవరు తాతా ఇతను..? అని చిన్నారి అడుగగా.. ప్రపంచం గుర్తించని గొప్ప యోధుడమ్మా.. భీష్ముడా తాతా..? హహ కాదమ్మా.. అంటూ సాగే డైలాగ్స్‌తోపాటు మాధవా.. వెయ్యేనుగుల బలశాలి భీముడికి మనవడిని. ఘటోత్కచుడుకు కుమారుడిని అంటూ బార్బరిక్ పాత్ర ఇంట్రడక్షన్ వీడియో సినిమాపై అంచనాలు పెంచుతోంది.




# 'పుష్ప 2' నుంచి 'గంగో రేణుక తల్లి' వీడియో సాంగ్ రిలీజ్.!

అల్లు అర్జున్ మాస్ తాండవం చూశారా.. 'పుష్ప 2' నుంచి 'గంగో రేణుక తల్లి' వీడియో సాంగ్ రిలీజ్.! ఇదిలావుంటే.. ఈ మూవీ నుంచి ఫుల్ వీడియో సాంగ్‌లను చిత్రబృందం ఒక్కొక్కటిగా వదులుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 'పుష్ప రాజ్' సాంగ్‌తో పాటు 'కిస్సిక్' దమ్ముంటే పట్టుకోరా షెకావత్ , సూసేకి.. అగ్గిరవ్వ మాదిరే ఉంటాడే నా సామి , సాంగ్‌లను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా 'గంగో రేణుక తల్లి' జాతర వీడియో సాంగ్‌ను విడుదల చేసింది. ఈ జాతర ఎపిసోడ్‌లో అల్లు అర్జున్ మాస్ తాండవం చేశాడు. దాదాపు 30 నిమిషాలకు పైగా ఉన్న ఈ సీన్ బన్నీ కెరీర్‌కు హైలెట్‌గా నిలిచింది. ఆస్కార్ అవార్డు విజేత చంద్రబోస్ ఈ పాటకు లిరిక్స్ అందించగా.. మహాలింగం పాడాడు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించాడు. థియేటర్‌లో ఉర్రుతలు ఊగించిన ఈ సాంగ్‌ను మీరు కూడా చూసేయండి. గ్ర కథానాయకుడు అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప 2 ది రూల్' . సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయిక నటించింది. డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వరల్డ్ వైడ్‌గా రూ.1760 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. మరికొన్ని రోజుల్లో అత్యధిక కలెక్షన్స్ సాధించిన బాహుబలి(రూ.1804 కోట్ల) సినిమా రికార్డును కూడా ఈ చిత్రం అధిగమించనుంది.





# కిరణ్ అబ్బవరం 'దిల్ రుబా' టీజర్ రిలీజ్

క' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న యువ నటుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'దిల్ రుబా' . ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు.ఇటీవల షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి టీజర్ ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. కిరణ్ అబ్బవరం న్యూ ఏజ్ లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు తెలుస్తుంది. నాని కృష్ణార్జున యుద్ధం సినిమా ఫేం రుక్సార్ ధిల్లాన్ ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. మరోవైపు ఈ సినిమాను ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది.గతేడాది క సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న కిరణ్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. ఇప్పటికే దిల్‌రుబాను విడుదలకు సిద్ధం చేసిన ఈ కుర్ర హీరో ఆ తర్వాత 'క' సీక్వెల్ తెరకెక్కించే పనిలో ఉన్నాడు.

# నాన్న అలా అంటాడనుకోలేదు :

హీరోయిన్ కీర్తి సురేశ్ ఇటీవల తన చిరకాల మిత్రుడు ఆంటోనిని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో వీరిద్దరి పెళ్లి జరిగింది. 15 ఏళ్ల ప్రేమకథను రోజుకో ఎపిసోడ్‌లాగా కీర్తి పంచుకుంటున్నారు. బేబీజాన్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి విశేషాలను పంచుకున్నారు. ముఖ్యంగా క్రిస్టియన్ పద్ధతి గురించి మాట్లాడుతూ.. ఆంటోనీ కుటుంబ ఆచారాలకు అనుగుణంగా ఆ సంప్రదాయం లో పెళ్లి చేసుకున్నామన్నారు. "క్రిస్టియన్ సంప్రదాయంలోనూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాక మా నాన్నతో మాట్లాడాను. 'నాన్నా.. ఈ సంప్రదాయం ప్రకారం వధువును ఆమె తండ్రి పెళ్లి వేదిక పైకి తీసుకురావాలి. నా కోసం మీరు కూడా ఆ విధంగా చేస్తారా?' అని అడిగా. 'తప్పకుండా చేస్తాను. మనం రెండు సంప్రదాయాల్లో వివాహం జరుపుతున్నాం. కాబట్టి నేను కూడా ఆ పద్ధతులు పాటిస్తాను' అని ఆయన బదులిచ్చారు. ఆ మాట నాకెంతో సంతోషాన్ని ఇచ్చింది. నేను చెప్పిన దానికి ఆయన అంగీకరిస్తారని అసలు ఊహించలేదు. కానీ ఆయన నా కోసం ఆ విధంగా చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది" అని కీర్తి సురేశ్ తెలిపారు. ఇటీవల బేబీజాన్ ఈవెంట్‌కు వెళ్లిన ఆమె పసుపుతాడు (మంగళసూత్రం)తో హాజరు కావడంపై ఆమె స్పందించారు. "దక్షిణాదిలో ఒక సంప్రదాయం ఉంది. పెళ్లి సమయంలో వధువు మెడలో వరుడు పసుపుతాడు కడతాడు. దానిని మేమెంతో పవిత్రంగా భావిస్తాం. పెళ్లైన కొన్ని రోజులకు ఒక మంచి ముహూర్తం చూసి మంగళ సూత్రాలను బంగారు చైన్‌లోకి మార్చుకుంటాం. జనవరి చివరివరకూ మంచి రోజులు లేవు. అప్పటివరకూ నేను ఎక్కడికి వెళ్లినా పసుపు తాడు తో కనిపిస్తాను" అని తెలిపారు. ఆంటోనీ, కీర్తి 15 ఏళ్లగా ప్రేమలో ఉన్నారు. కీర్తి కంటే అతను ఏడేళ్ల పెద్దవాడు. అందరిలాగే రిలేషన్‌లో ఉన్నప్పుడు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నామని కీర్తి చెప్పారు. కొవిడ్ సమయంలో కలిసి ఉన్నామని, 2022లో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నామని కీర్తి అన్నారు. పెద్దల అంగీకారంతో ఈ జంట డిసెంబర్‌లో వివాహబంధంలోకి అడుగుపెట్టింది. కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో గోవాలో పెళ్లి జరిగింది.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**